RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 || సంచిక : 277 || గుంటూరు || గురువారం, ఏప్రిల్ 03 , 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



## వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

- కానీ 163 కోట్లేనా?
- వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడి
- రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే
- అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారు
- అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోంది



## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్

- భారత నౌకాదళం స్వాధీనం
- అనుమానాస్పద నౌకలను తనిఖీ
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర
- ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్

# గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు



- తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్‌బుక్‌లోకి పేరు ఎక్కిస్తా
- పేదరికం లేని ప్రకాశం జిల్లా మా లక్ష్యం
- కనిగిరి ప్రాంతంలోనే 50 సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం
- కనిగిరిలో రిలయన్స్ సిబిజి ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి లోకేష్

**కనిగిరి**

తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్ బుక్ లోకి పేరు ఎక్కిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతున్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని అన్నారు. ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డి తో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయి లో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు


## వైసీపీ అంతా నాశనం చేసింది..

- మంత్రి నారాయణ సీరియస్
- గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద బడ్జెట్ పోతుంది'
- వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించకుండా ఆపేసింది
- గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135 లీటర్ల నీరు అందేది
- మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకొస్తున్నాం



**విజయవాడ**

దేశంలోనే మొట్టమొదటిసారిగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుజనా సర్వీస్ సెంటర్ మంత్రి నారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వాహనాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'సుజనా చౌదరి 2004 నుంచి నాకు పరిచయం. కేంద్ర మంత్రిగా ఆయనకు అపారమైన అనుభవం ఉంది. సుజనా ఫౌండేషన్ ద్వారా సుజనా మిత్రను ప్రారంభించినందుకు నా అభినందనలు. ఒక నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆదర్శ నియోజకవర్గంగా చేసేందుకు తపన పడుతున్నారు. 2014-19లో ఇదే శాఖకు



## మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా

- తిరుమలలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్ష
- గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్
- పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష
- టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చ



## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు

- సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నేడు నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి చైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు

# హ్యాట్సాఫ్..

- మీ నిబద్ధతకు ఎప్పుడూ రుణపడి ఉంటా
- వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ
- కూటమి ప్రభుత్వం వాళ్ల ముందు నుంచి ఉన్న కంచం లాగిపడేసింది
- "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది
- రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని
- నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను.

**గుంటూరు**

వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల నోట్లోకి నాలుగు ముద్దలు వెళ్లేవని.. కానీ కూటమి ప్రభుత్వం వాళ్ల ముందు నుంచి ఉన్న కంచం లాగిపడేసిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో బుధవారం తాడేపల్లిలోని కేంద్రకార్యాలయంలో భేటీ అయిన ఆయన.. ఈ సందర్భంగా కూటమి అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వాళ్ల తెగువను అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల





## కాళ్ల బేరానికి మావోయిస్టులు

- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన
- గత 100 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్‌లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి
- కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి
- అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం"

# సంపాదకీయం

## బెట్టింగ్ యాప్‌లకు జీవితాలు బలి

ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడం లేదు. దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నవాళ్లు వేల మంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలా మంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా మరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20 నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మీ, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలి తీసుకునే దిశగా వెళ్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడక్షన్స్ ఇవ్వడం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలా మంది ఓ వృత్తిగా ఎంచుకుంటున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతున్నారు.

కరోనా సమయంలో పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్ లైన్ ఆటలకు అడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్ ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో కూరుకుపోయి కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్ళు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తూ నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలా మంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు , వెబ్ సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతో పాటు గేమ్‌లకు రివార్డ్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి 20లు, వన్ డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్ మ్యాచ్‌లు, ప్రో కబడ్డీ, రమ్మీ, పేకాట వీడియో గేమ్స్ ఇలా ఆన్ లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. ఇవేకాక ఆన్ లైన్ స్పాట్, బ్లాక్ జాక్, బక్కట్ పోకర్, తీన్ పట్టి, అందరు బహార్, ఆన్‌లైన్ క్యాష్‌ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో యాప్‌లు, ఆన్‌లైన్‌లో మోసాలు పెరిగిపోయి, మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేళల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్ లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా, ఇంకా కొన్ని యాప్‌ల గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు.

స్మార్ట్ ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల చత్తీస్‌గఢ్ లో వెలుగు చూసిన మహాదేవ యాప్ కేసులో ఇదే విషయం తేటతెల్లమైంది. ప్రముఖులతో యాడ్స్ ఇప్పించడం అమాయకులను ముగ్గులోకి దించడం ద్వారా డబ్బులు వసూలు చేయడం, మొత్తంగా ఆటలకు బానిసలు చేయడం నిత్యకృత్యమైంది. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్‌మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్‌లైన్ మోసాలతో దేశంలో కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నది.

ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. ఖాళీగా ఉంటూ ఏదైనా చూస్తున్న కొద్దీ ఏవేవో ప్రకటనలు, ఆకర్షించే బొమ్మలు, ఆటలు, మన డిస్‌ప్లే మీద ఆకర్షిస్తూ ఉంటాయి. మరి అలాంటి తరుణంలో వాటి జోలికి పోకుండా వాటిని యాపులను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉంటే మంచిది. వాటి మీద టచ్ చేస్తే ఆ యాప్‌లు డౌన్‌లోడ్ అయి మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు గానీ లేదా డబ్బులు పెట్టి నష్టపోయేటువంటి పరిస్థితి గానీ వస్తుంది. దానివల్ల ఇంట్లో అనర్థాలు, ఇబ్బందులు, అప్పుల గొడవలు, మనస్పర్థలు, ప్రశాంతత లేక ఆత్మహత్యల ఆలోచనలు వచ్చే ప్రాణాలనే బలి తీసుకునేటువంటి అవకాశం ఉంటుంది. అందుకే స్మార్ట్ ఫోన్‌లో కానీ, ఇంటర్నెట్‌లో కానీ తెలిసినటువంటి యాపులను వినియోగించడం మంచిది. తెలియని యాప్‌ల జోలికి వెళ్ళకూడదు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారిన పడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు అధికంగా జరుగుతున్న వేళ ఈ యాప్స్ ప్రమోషన్‌తో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే వారిపై చర్యలు తీసుకొని, ఉజ్వల భవిష్యత్తు వున్న భవితను కాపాడుదామని ఆశిద్దాం.

# ప్రతి ఒక్కరి కంటా వెలుగు నిండాలి

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం యొక్క తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ మరియు నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వంటి అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, అంధత్వ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి.ప్రపంచ వ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒక రూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికి సరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ, సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టి లోపంతో బాధపడుతుండగా, వీరిలో 90% మందికి నివారించ దగిన సమస్యలే ఉండటం విచారకరం. అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ఇది ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం యొక్క



ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈ వారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ మరియు చికిత్సా పద్ధతులను, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతో పాటు, NGO లు మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి.భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం యొక్క ప్రాబల్యాన్ని 0.3%కి తగ్గించడం. దీని కోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకం కింద కొనసాగుతున్నాయి.అంధత్వ నివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్న సమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈ వారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతి ఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మన జీవితాల్లో వెలుగు నింపుకుందాం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# సంపన్నుల దయతో పేదరికం పోతుందా?

ఉన్నోళ్ల దయతో రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది రోజున ఘనంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్‌నర్‌షిప్ (పి4)ను ప్రకటించి ఈ కార్యక్రమం ప్రాధాన్యత గురించి వివరించారు. పి4 పేరిట ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల ప్రయోజనం ఉంటుందా? అన్న ప్రశ్న పలువురిలో ఉంది. పది వేల మంది బంగారు కుటుంబాల (పేదలు) వారు, 600 మంది మార్గదర్శకులు (సంపన్నులు)తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మచ్చుకు ఓ రెండు కుటుంబాలను ఎంపిక చేసుకుని వారితో మాట్లాడారు. వారి సమస్యలను ప్రస్తావిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి 600 మంది మార్గదర్శకులలో మచ్చుకు ముగ్గురు పారిశ్రామికవేత్తలతో ఆ వేదికపై ముఖ్యమంత్రి మాట్లాడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాటల్లో చెప్పాలంటే రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లేకుంటే రాష్ట్రం ఏమైపోయేదో, పి4 లాంటి కార్యక్రమాలు వచ్చేవా? అని ప్రజలకు ప్రశ్నలు వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. వేదిక మీద పిలిపించుకొని మాట్లాడిన పేద కుటుంబాలు కాదు కాదు బంగారు కుటుంబాల ప్రతినిధులైన గొర్రెల కాపరి నరసింహ స్వామి, భవన నిర్మాణ కార్మికుడు ఇస్మాయిల్ పలు ప్రశ్నలను లేవనెత్తారు. తమ కుటుంబమంతా కష్టపడినా కడుపు నిండా కూడు తినలేని దౌర్భాగ్యకరమైన పరిస్థితికి కారణమేంటని నరసింహస్వామి ప్రశ్నిస్తే కుటుంబం గడవడానికి, ఆడబిడ్డను చదివించడానికి ఇస్మాయిల్, ఆయన కుమారుడు మొత్తం కుటుంబం కష్టపడుతున్నా చాలీచాలని పరిస్థితులు, బిడ్డకు ఫీజులు కట్టలేని దయనీయమైన పరిస్థితికి కారణం ఏమిటో తెలియడం లేదని వాపోయారు. గొర్రెల కాపరి నరసింహ స్వామి, భవన నిర్మాణ కార్మికుడు ఇస్మాయిల్ పేదరికానికి ప్రభుత్వ బాధ్యత లేదా?జగన్మోహన్ రెడ్డి హయాంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉండేదని, ఇప్పుడు తమతో సమానంగా ఆ కార్మికుడిని కూర్చోపెట్టుకున్నామని పవన్ కల్యాణ్ గొప్పగా ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి హయాంకి ఇప్పటికీ భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? అన్నదానికి సమాధానం లేదు. ఇస్మాయిల్ భార్య, నరసింహస్వామి భార్య ఇరువురూ ఇంటి పనులతో పాటు, పూలు కడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వేదిక మీదకి పిలిచి మాట్లాడించుకున్న పేద కుటుంబాల్లోని సభ్యులు అందరూ కష్టపడుతున్నారు. అయినా జీవించటానికి తంటాలు పడుతున్నారన్న విషయం వారి మాటల్లోనే వ్యక్తం అయింది. రాష్ట్రంలో ఈ పరిస్థితి కారకులు ఎవరు? రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు సంపన్నుడికైనా, సామాన్యుడికైనా ఒకటే. కొనుగోలు శక్తి లేని వారి కష్టం గురించి వారి మాటల్లో అర్థమయింది.

సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు సంపన్నులను, పేదలను కూర్చోబెట్టి సుద్దులు చెబుతున్నారు. ప్రపంచం మొత్తం శోధించి ఎక్కడా లేని విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ప్రకటించారు.చంద్రబాబు చెబుతున్నట్టు ఇదేదో కొత్త పథకం కాదు. పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలోకి వచ్చిన ప్రతిసారీ పెట్టుబడుదారుల పట్ల భ్రమలు కల్పించేందుకు పాలకులు చేసే పనులన్నీ ఇలాంటివే! రాష్ట్రంలో పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాల బాధ్యత సంపన్నులకు అప్పగిస్తున్నామని ప్రకటించి ప్రభుత్వం ఆ బాధ్యత నుంచి వైదొలిగింది. సంపన్నుల దయాదాక్షిణ్యాలతో ఏ దేశంలోనైనా పేదరికం తొలగిందన్న ఉదాహరణ ఉందా? సంపద కూడబెట్టుకున్న వారిలో పరివర్తన ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చనే చంద్రబాబు సిద్ధాంతాన్ని గతంలో అనేకమంది వివిధ దేశాల్లో చెప్పి ఆచరణలో అది అమలు కాదని గ్రహించారు. అంబేద్కర్, వివేకానందుడు, అబ్దుల్ కలాం, ఎన్టీ రామారావుల గురించి చంద్రబాబు నాయుడు వివరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంతవరకు బాగానే ఉంది. ఆ తరువాత మెగా కృష్ణారెడ్డి, చలమలశెట్టి అనిల్ కుమార్, లోక్‌సభ సభ్యులలోనే అత్యంత సంపన్నుడైన పెమ్మసాని చంద్రశేఖర్, పవన్ కల్యాణ్, తనను కూడా ఆదర్శంగా తీసుకోవాలని చెప్పుకొచ్చారు. మెగా కృష్ణారెడ్డి వ్యాపార రంగంలో ఎలా బలపడ్డారు? అనే దానిపై అనేక వివాదాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్‌లో పైపుల కుంభకోణం, వందల, వేల అపార్ట్‌మెంట్ల నిర్మాణంలో, ఆయనకు ఉన్న ప్రైవేటు విమానాలు రాజకీయ నేతలకు ఉపయోగ పడుతున్న తీరు, కిర్లోస్కర్ కంపెనీకి సబ్ కాంట్రాక్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన కృష్ణారెడ్డి అదే కిర్లోస్కర్ కంపెనీ ఆయనకు సబ్ కాంట్రాక్టర్‌గా మారిన తీరు, మెడికల్ విద్యార్థుల నుంచి అడ్మిషన్ల పేరిట వసూళ్లు తదితర అనేక వివాదాల్లో కూరుకుపోయి ఉన్నారు. ఇక చలమలశెట్టి అనిల్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఈ రేస్ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. ఆయన స్థాపించిన గ్రీన్ కో ఎనర్జీ సంస్థ పలు వివాదాల్లో కూరుకుపోయి ఉన్నది. కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన ఈ అనిల్ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వివాదాస్పదమైన కార్పొరేట్ వ్యక్తి. అవినీతి కేసుల్లో ఇరుక్కున్నారు. ఈ ఇరువురు పారిశ్రామికవేత్తలు అధికారంలో ఏ పార్టీ ఉన్నా తమ పనులను జరిపించుకోవడంలో ఘనులు. ఇలాంటి ఘనమైన పేరున్న వివాదాస్పదమైన వ్యక్తులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమతో సమానంగా వేదికపై ఆసీనులను కావించటం, వారి ద్వారా రాష్ట్రంలో పేదరికం నిర్మూలిస్తామని చెప్పడం ఏ మేరకు సమంజసమో వారే చెప్పాలి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి 600 మంది మార్గదర్శకులలో వివాదం లేని వ్యక్తులను వేదిక మీదకు పిలిపించుకోవటానికి జాగ్రత్త తీసుకుని ఉండాల్సింది. ఆ జాగ్రత్త తీసుకోకపోగా వీరినే ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రకటించటం.. రాజకీయ నాయకులకు కార్పొరేట్‌కున్న బంధాన్ని మరో మారు వెల్లడి చేసింది. తమతో సమానంగా రెండు గంటలపాటు ఓ గొర్రెల కాపరిని, భవన నిర్మాణ కార్మికుడిని కూర్చోబెట్టుకొని రాష్ట్రమంతా ఇలానే ఉన్నట్టుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. వాస్తవంగా పేదలంటే లెక్కలేనితనం రాష్ట్రంలో అడుగడుగునా కనిపిస్తుంది. పేదలు రెవెన్యూ కార్యాలయాల్లో అడుగు పెట్టడానికి వీల్లేదు. పోలీస్ స్టేషన్లో వీరికి జరుగుతున్న అవమానాలు లెక్కలోనివి కాదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో వీరికి ఎదురవుతున్న అనుభవాలు ఒకటి రెండు కాదు. పేదలకు సాయం చేయకపోతే పోయింది. కనీసం వారిని మనుషులుగా చూసే పరిస్థితినైనా రాష్ట్రంలో తీసుకు రావడానికి ఏం చేయాలో నేతలు ఆలోచించడం మంచిది. బంగారు పేరులోనే కాదు ఆచరణలోనూ రావాలి.

# అసమాన యోధుడు జనరల్ మానెక్ షా



ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హెూర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు.1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు.1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు. బ్రిటీష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది. 1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు.ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం. మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పోతే నిర్దాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం,

విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు. భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయస్సులో మృతి చెందారు.

# ఐఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడం దేనికి సంకేతం !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

భూటాన్, మాల్దీవ్స్ లాంటి సార్క్ దేశాలతో పోల్చితే భారత ప్రభుత్వం విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ చాలా తక్కువగా ఉంటున్నదని ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. దీనికి తోడుగా గత విద్యా సంవత్సరాలతో పోల్చితే 2023 - 24లో ఐఐటిలో బి టెక్ చేసిన విద్యార్థినీవిద్యార్థుల ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటిల్లో తగ్గిన ప్రాంగణ నియామకాలు: ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ప్రతిష్టాత్మక ఐఐటి, ఐఐఐటి సంస్థల్లో 2021 - 22తో పోల్చితే 2023 - 24లో ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయని కమిటీ అధ్యయనంలో తేలింది. దేశవ్యాప్త 23 ఐఐటీల్లో ఐఐటి-వారణాసి మినహా (2021-22లో 83.15 శాతం నుంచి 2023-24లో 88.04 శాతానికి పెరగడం గమనించారు) మిగిలిన 22 ఐఐటీల్లో బి టెక్ పూర్తి చేసిన యువత క్యాంపస్ ప్లేస్మెంట్లు తగ్గడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఐఐటీ - మద్రాస్‌లో 2021-22లో 85.71 శాతం నుంచి 2023-24లో 73.29 శాతానికి తగ్గడం గమనించారు. అదే విధంగా ఐఐటి-బాంబేలో 96.11 శాతం నుంచి 83.39 శాతానికి, ఐఐటి - కాన్పూర్‌లో 93.63 శాతం నుంచి 82.48 శాతానికి, ఐఐటి-ఢిల్లీలో 87.69 శాతం నుంచి 72.81 శాతానికి, ఐఐటి-గౌహతిలో 89.77 శాతం నుంచి 79.10 శాతానికి, ఐఐటి-రూర్కీలో 98.54 శాతం నుంచి 79.66 శాతానికి, ఐఐటీ - హైదరాబాద్?లో 86.52 శాతం నుంచి 69.33 శాతానికి, ఐఐటి-ధార్వాడ్‌లో 90.20 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 70.25 శాతానికి ప్రాంగణ నియామకాలు తగ్గడం గమనించారు. ఐఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి కారణాలు: ఐఐటి, ఐఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి యువత ఉన్నత విద్యకు మొగ్గు చూపడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారడం, జాబ్ మార్కెట్‌లో వచ్చిన మార్పులు, ఆధునిక నాణ్యమైన బోధనల్లో కొంత అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని కూడా స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఎన్ఐటీల్లో వార్షిక వేతనాల ప్యాకేజీల సగటు కనిష్ఠంగా ?5 లక్షల నుంచి అత్యధికంగా ?15 లక్షల వరకు మాత్రమే అందించడం విచారకరం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య విభేదాలు: తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 అమలుకు సిద్ధంగా లేకపోవటంతో సర్వశిక్ష అభియాన్, పిఎం శ్రీ పథకాలకు దూరంగా ఉన్నాయనే కారణాలతో ఆయా రాష్ట్రాలకు విద్యా నిధుల విడుదలను ఆపి వేయడం జరిగిందని, ఇది మంచి పరిణామం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. తమిళనాడుకు చెందిన దాదాపు 2,152 ?1,000 కోట్లు, కేరళకు చెందిన ?1,000 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ? 860 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని తేలింది. దేశం గర్వించదగిన అంతర్జాతీయ స్థాయి ఐఐటీల్లో సహితం ప్రాంగణ నియామకాలు తగ్గడం అనే అంశాన్ని తేలికగా తీసుకోకుండా సత్వరమే యువతలో అత్యాధునిక నైపుణ్యాల శిక్షణలు అమలు చేయడం మాత్రమే ఏకైక మార్గమని కమిటీ అభిప్రాయపడుతూ ఐఐటీలకు సూచనలు చేసింది. రానున్న రోజుల్లో ఐఐటీల్లో దాదాపు 100 శాతం వరకు ప్రాంగణ నియామకాలు సుసాధ్యం కావాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఐఐటీ యాజమాన్యాలు కూడా వడి వడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.

# 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి..

**పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం**

**పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**



రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా గారు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నపుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉ ంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ గారు తెలియజేశారుఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యాన్ని ప్రారంభించి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్.

ఖానాపురం ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం బుధవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. మండలంలోని ధర్మరావుపేట, రాగంపేట గ్రామాలలోని రేషన్ షాపుల వద్ద సన్నబియాన్ని ఆర్డిఓ ఉమారాణి, పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ సన్న బియ్యాన్ని ప్రారంభించి రేషన్ కార్డు కలిగి న లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క పథకమును హామీని నెరవేరుసా్త ప్రజలకు అందజేస్తున్నారని తెలుపుతూ, ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీటిని త్వరలోనే ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తారని మండల ప్రజలకు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, తహసిల్దార్ కిరణ్ కుమార్, సివిల్ సప్లై డిటి సంధ్యారాణి, ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్వామి, నెక్కొండ బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు గద్రాతి రవి, మాజీ ఎంపీటీసీ బల్గూరి విజాకర్ రావు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్, కనుకటి రాజు, నాయకులు కోరే రాములు, నాంచారి కుమారస్వామి, వెంకటేష్, ప్రవీణ్, మహేష్, రాంబాబు, దేవేందర్, సోమేష్, యారా ప్రభాకర్, రికార్డ్ అసిస్టెంట్లు ఐలేష్, సుధాకర్, స్వామి, రవి, గోవర్ధన్ రేషన్ డీలర్లు హాలియా, సంపత్ రావు, లక్ష్మి, రానప్రతాప్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన చారిత్రక బావిని సందర్శించిన రాజ వంశీయులు

**పునరుద్ధరిస్తామని రాజ కుటుంబాలకు హామీ ఇచ్చిన కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**



గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా పురాతన కట్టడాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ కుటుంబాలు (వారసులు) కొత్త బావిని పరిరక్షించాలని, పునరుద్ధరించాలని తెలుపుతూ కలెక్టర్ బి.ఎమ్.సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. గత రెండు నెలలుగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయని, గద్వాల పట్టణంలోని పురాతనమైన కొత్త బావినీ అలాగే అన్ని కట్టడాలను సంరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి ఎమ్. సంతోష్ సంస్థానాధీశుల కుటుంబాలతో మాట్లాడుతూ పట్టణంలోని ఇతర బావుల్ని ఎలా సంరక్షించామో అదే మాదిరిగా కొత్త బావిని కూడా సంరక్షించి పర్యాటక కేంద్రంగా మారుస్తామని అన్ని విధాల అన్ని అంగులతో తిరిగి పాత పురాతన స్థితికి వారం రోజుల్లో తీసుకువస్తామని ఆయన ఖచ్చితమైన హామీని ఇవ్వడం జరిగింది. బావిని ఆక్రమణ చేసిన వ్యక్తులతో కూడా మాట్లాడానని వారిని కూడా ఒప్పించడం జరిగింది.

బావిని అన్ని విధాల సంరక్షిస్తామని గట్టి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజ కుటుంబాల వారసులు విక్రమ సువాసినీ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, వెంకటాద్రి రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజ కుటుంబాల మైన మేము ఏనాడు రాజా వంశస్థులకు చెందిన ఆస్తులను కట్టడాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయలేదని ఏనాడో మా పెద్దలు వాటిని ప్రజల పరం చేశారని ఆ ఉద్దేశాన్ని లక్ష్యాన్ని తాము ఆటంక పరచలేదని అవి ప్రజలకు చెందాలని మేము భావిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని అనేక బావుల్ని ఇప్పటికే ఆక్రమించుకున్నారని మిగిలిన కొన్ని బావులను కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై, పౌరులపై, పట్టణ వాసులపై ఉందని రాబోయే తరాలకు మా పెద్దల చారిత్రక నిర్మాణాలు, చరాస్తిని అందించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బావి దగ్గర బావిని పూడ్చిన విధానాన్ని మట్టిని చూసి ఇంత దారుణం జరుగుతుందని ఈ బావిని పూడ్చుడానికి వారికి ఎలా మనసు ఒప్పిందో తెలియటం లేదని ఇంత దారుణానికి ఒడిగట్టారు. ఇకనైనా ప్రజలు, ప్రజాప్రతినిధులు, గద్వాల సంస్థానానికి ఉన్న అపురూపమైన బలమైన పురాతన కట్టడాలని సంరక్షించుకోవాలని సంరక్షించుకోకపోతే చరిత్ర మనల్ని క్షమించదని ఎవరు ఆక్రమించుకున్న వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయే స్థితి రాకూడదని వారు తీవ్ర ఆవేదనని వ్యక్తం చేశారు. తమ పెద్దలు చేసిన గొప్ప పురాతన సంపదను కాపాడుకోలేక పోయామని మీరైనా కాపాడమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలలుగా జరుగుతున్న ఈ పరిణామం తమను ఎంతో కలచివేసిందని ఇక ఈ వివాదానికి ముగింపు పలకాలని అందరికీ ఆవేదనతో విన్నవించారు. ఈ మొత్తం కార్యక్రమాల్లో రాజ కుటుంబాల వెంట సీనియర్ సిటిజన్ ఫోరం పురాతన కట్టడాల పరిరక్షణ సమితి అధ్యక్షులు మోహన్ రావు, అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షుడు నాగరదొడ్డి వెంకటరాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, సిపిఎం జిల్లా నాయకుడు నరసింహ, ఎస్సీ హనుమంతు, మల్దకల్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, ప్రజా సంఘాల నాయకుడు సాదిక్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.....**...



రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏప్రిల్02(వుదయం ప్రతినిధి):రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బదులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారుడీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) నుండి మరియు 22 (2) 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము.

మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోవడం సిగ్గుచేటు.

**ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధాని ఫోటో ఉండాలి.**

**ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.**

**బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్.**



ఖానాపురం ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీ బియ్యాన్ని కలిపి ఇచ్చుకుంటూ మొత్తం మేమే ఆరు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్నామని రాష్ట్ర ప్రజలకు చెప్పుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రివర్గానికి ప్రభుత్వానికి సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాదారపు అశోక్ మండల ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదేశానుసారం.జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచన సలహా మేరకు మండల%శీ%లో పలు రేషన్ షాపులను సందర్శించి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజలు కష్టసుఖాలను తెలుసుకొని తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఐదు కేజీల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీ బియ్యాన్ని కలిపి 6 కేజీల బియ్యాన్ని మేమే ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రభుత్వానికి సిగ్గుచేటు అని ఆయన తీవ్రంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. అలాగే ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్లి మధు, మాజీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్, సీనియర్ నాయకులు లింగభబత్తుల యకసాయన్న, అనబత్తుల విజయ్, మండవ నరేష్, సామ మల్లారెడ్డి, రాసూరి రంజిత్, రాపాక వెంకటనర్సయ్య, బానోతు అనిల్, కొయ్యేడి శ్యామ్, నార్లపురం పాపయ్య, ఆకుల హేమంత్, గొంది కిరణ్, కోయ్యేడి సాగర్, అటికే కుమారుస్వామి, కలకోట సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ



వెల్దండ ఏప్రిల్ 2 (వు దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీర్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్ పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో నాలుగో రేషన్ షాపులో తాసిల్దార్ కార్తీక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్ , పర్వత్ రెడ్డి, రషీద్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, హమీద్, నారాయణ, శంకర్ నాయక్, రమేష్, భరత్ గౌడ్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, రేషన్ డీలర్ పుష్పగిరి శ్రీను, ఆనంద్, రాజు తో పాటు పలువురు పాల్గొన్నారుమండల పరిధిలోని తిమ్మినో నీ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, ప్రశాంత్ రెడ్డి లు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు

# ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ముగింపు



మరికల్ లో ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని10వ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాది ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసినావని మరియు పాఠశాలలో మంచినీటి సౌకర్యం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్ మంచిగా నిర్వహించాలని పరీక్షలు మంచిగా రాసినావని విద్యార్థులు అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు చేశారు వేసే కాలంలో విద్యార్థులు ఇంటిదగ్గర ఒక ఉండకుండా వివిధ పోటీ పరీక్షలు చదువుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచచారు


# సప్తమ బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన శ్రీ కోదండ రామాలయం.

**ఆలయ చైర్మన్ ఎర్రబెల్లి బలరాం.**



ఖానాపురం ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి.మండలంలోని రంగాపురం గ్రామంలోని శ్రీ కోదండరామాలయంలో ఈనెల 4 నుండి 6 వరకు నిర్వహించే సప్తమ భ్రహ్మోత్సవాలకు శ్రీ కోదండరామాలయంను గ్రామస్తుల భక్తుల దాతల సహాయ సహకారంతో సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆలయ చైర్మన్ ఎర్రబెల్లి బలరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4 నుండి 6 వరకు జరిగే సప్తమ బ్రహ్మోత్సవాలలో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పేదవాడి సంక్షేమమే మా లక్ష్యం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో గల పౌరసరఫరాల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి సన్నబియ్యం కొనుగోలు చేసి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రతకు పెద్దపీట

**కాంగ్రెస్ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాస్**



వెల్దండ ఏప్రిల్ 2 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆహార భద్రత కు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకులు గున్నేళ్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల పరిధి లోని రాచూర్ గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్య క్రమా న్ని శ్రీనివాస్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.

ఇందులో భాగంగా పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమా న్ని అమలు చేస్తున్నార ని అన్నారు.. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య కాంగ్రెస్ యువ నాయకుడు గుత్తి చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే దేశభక్తులు.!

**– ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం**
**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

హనుమకొండ, ఏప్రిల్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : కమ్యూనిస్టులే దేశ భక్తులని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు, రాజ్యాంగ రక్షణ కొరకు దేశభక్తులుగా కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేసి దేశ స్వాతంత్రాన్ని సాధించడంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల ఆహ్వాన సంఘ ఏర్పాటు సభకు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ఈడి, సిబిఐని వాడుకుంటూ ప్రతిపక్ష పార్టీలను భయబ్రాంతులకు గురిచేస్తూ రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఉత్తరాది రాష్ట్రాలలో, ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతీయ పార్టీలను, ప్రతిపక్ష పార్టీలపై సిబిఐ, ఈడిని వాడుకొని కుట్రలు చేస్తూ భయపెడుతూ మైనార్టీ ప్రభుత్వాలను మెజార్టీగా మార్చుకుంటున్న చరిత్ర భాజపాది అని అన్నారు. మైనార్టీలపై దళితులపై దాడులు వెంటనే నిలిపివేయాలని లేనిచో ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చత్తీస్ గడ్డి లో నరమేధం ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్నదని, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో మహిళలను, గిరిజనులను, అమాయకులను చంపడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, మహిళా సమాఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నాయకులు నకిర్తి ఓదెలు,




సుదర్శన్, ఏదునూరి వెంకట్రాజం, షేక్ బాబు, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, రాజయ్య, నేదునూరి సాంబయ్య, రేణిగుంట్ల వంశీ, వడ్లూరి సుధాకర్, గిన్నారపు రాజు, పస్కుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు..!

ఈ సందర్భంగా మే 26,27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించారు. హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా మోతే లింగారెడ్డి, అధ్యక్షులుగా నేదునూరి రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా నేదునూరి జ్యోతి, చీఫ్ పాట్రన్ లుగా ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మిని ఎన్నుకోవడం జరిగినది. అలాగే 15 మంది ఉపాధ్యక్షులు, 15 మంది కార్యదర్శులు, 25 మంది కమిటీ సభ్యులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

## 17వ శతాబ్దాంలో జన్మించిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న



(గద్వాల ఏప్రిల్ 02 వుదయం ప్రతినిధి ) గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో గౌడ సంఘం మండల నాయకులు యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే పాల్గొన్ని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...17వ శతాబ్దాంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చర్ల శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, విజయ్, రాజశేఖర్ , రామకృష్ణ నాయుడు, ఉరుకుందు, చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, గోపి, శేఖర్, కాసీం, శేఖర్ రెడ్డి, టీచర్ గోవిందు, పవన్ రెడ్డి, నాసిర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు
## శ్రీ చైతన్య డైరెక్టర్ శ్రీవిద్య



ఖమ్మం, ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): ఖమ్మం పట్టణంలోని మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాల యందు నిర్వహించిన ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. ఈ ఫలితాల్లో మామిళ్లగూడెం బ్రాంచ్ కి చెందిన 94 మంది పిల్లలు ఎంపికయ్యారు ఇందులో ఆరవ తరగతి విద్యార్థి తరుణశ్రీ,మొదటి బహుమతి మరియు నాల్గవ తరగతి విద్యార్థి శశాంత్ మూడో బహుమతి , తొమ్మిదవ తరగతి విద్యార్థిని కార్తీక సిరి నాల్గవ బహుమతి , ఐదో తరగతి విద్యార్థిని ఆరాధ్య ఐదో బహుమతి మరియు ఎనిమిదో తరగతి అకిరా నందన్ ఐదవ బహుమతి గెలుచుకోవడం జరిగింది . మిగిలిన విద్యార్థులకి 19 స్పెషల్ అండ్ కన్సోలేషన్ బహుమతులు ,16 గోల్డ్ మెడల్ , 59 కన్సోలేషన్,మెరిట్ సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ గెలుచుకోవడం జరిగింది ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభను చాటడంలో కృతకృత్యులయ్యారని, ప్రతి పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం చేతన్, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రిన్సిపాల్ నీరజ, డీన్ సైదులు బాబు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి,ప్రైమరీ ఇన్చార్జ్ హారిక, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ మానస , విద్యార్థులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



బెల్లంపల్లి, ఏప్రిల్02 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సభవత్ మోతిలాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు దుర్గం రాజేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పేదలందరికీ ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.!

**– ప్రజా ప్రభుత్వం పేద ప్రజల మేలు కోరే ప్రభుత్వం**
**– 31వ డివిజన్ లో రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసిన కార్పొరేటర్ మామిండ్ల రాజు**



హనుమకొండ, ఏప్రిల్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేటలో పేద ప్రజలకు రేషన్ షాప్ ద్వారా ప్రజలకు సన్న బియ్యం స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ లాంఛనంగా ప్రారంభించారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలకోసమే ఆలోచిస్తుందని, వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకాన్ని తేవడం చాలా సంతోషకరమని కార్పొరేటర్ రాజు అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు ప్రత్యేక కృత్ఞతలు ప్రజలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్ మోహన్ రావు, మాడిశెట్టి శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, సీనియర్ నాయకులు కనుకుంట్ల కృష్ణ సత్తు రమేష్, రేషన్ బియ్యం పంపిణీ దారులు వెనుకంటి విజయపాల్, రాసమల్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బివిఆర్ఐటీ లో సాంకేతిక సాంస్కృతీక మహోత్సవం...






కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2,(వుదయం ప్రతినిధి ),బాచుపల్లిలో ఉన్న బీవీఆర్ఐటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ తమ సాంకేతిక-సాంస్కృతిక మహోత్సవం (సినెర్జియా 2025) ను విద్యార్థుల వ్యవహారాల మండలి మద్దతుతో అధ్యాపకుల సహకారంతో ఘనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ వేడుకలో సుమారు 500 మంది విద్యార్థులు వివిధ సాంకేతిక, సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ సమావేశంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎన్. సునిత తొలిసారి ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని, ఇందులో నూతన సాంకేతికతలకు సంబంధించిన అనేక పోటీలు జరుగుతున్నాయని ఈ పోటీలు విద్యార్థులను ఆలోచించేందుకు, విశ్లేషించేందుకు, ప్రస్తుత ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు సహాయపడతాయని ఆమె తెలిపారు. కళాశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ కొత్త సాంకేతికతలను నేర్చుకునే అవకాశం కల్పిస్తూ తమను తాము అభివృద్ధి చేసుకునే వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నీ, విజయ, డైరెక్టర్, వీ ఎనబ్లె, వీ హబ్, తన ఎంటర్ప్రెన్యూర్షిప్ జర్నీని షేర్ చేసుకున్నారు. మహిళా విద్యార్థులు ప్రతి సమస్యను ఒక అవకాశంగా తీసుకుని దానికి పరిష్కారాలు కనుగొనాలని ఆమె సలహా ఇచ్చారు. ఎంటర్ప్రెన్యూర్షిప్ వైపు ప్రయాణంలో అనేక ఉదాహరణలను వ్యాపార ప్రపంచంలో తన ప్రయాణానికి సంబంధించిన అనేక అంశాలను వివరించారు. సినెర్జియా కన్వీనర్ డా. మాలతి విద్యాసంస్థల్లో ఇటువంటి సాంకేతిక-సాంస్కృతిక మహోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంకేతిక పోటీ భావాన్ని పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధ్యాపకులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల వ్యవహారాల మండలి అధ్యక్షురాలు ఖ్యాతి వివరాలను వివరిస్తూ ఈ మూడు రోజుల కార్యక్రమంలో మొత్తం 35 ఈవెంట్లు జరుగుతాయని రోబోటిక్స్, ఏ అర్ వి అర్, 3డి, ప్రింటింగ్,, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై పోటీలు నిర్వహించారు. ఈ ఈవెంట్ విజయవంతం కావడానికి కారణమైన స్టూడెంట్ అఫైర్స్ కమిటీని ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు, ఫ్యాకల్టీ సభ్యులు అభినందించారు.

## రేషన్ సన్న బియ్యం ప్రారంభించిన సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం గ్రామం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమన్ని ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ మండల కేంద్రంలో ప్రతి గ్రామాలలో రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, మత్స్య శాఖ డైరెక్టర్ ముద్రబోయిన వీరేందర్, రేషన్ డీలర్ కొప్పుల ఉప్పులయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి రాము, యాదవ సంఘం అధ్యక్షుడు ఓట్టే మల్లయ్య, నల్ల మాస వెంకన్న, చింతల సత్యం, పశులేటి వీరేందర్, చింతల కృష్ణమూర్తి, జక్కుల వెంకన్న, కొప్పుల రంజాన్, వల్లభదాస్ నాగన్న, రాయల వసంతు, అనపర్తి నాగన్న, అన్నపర్తి వంశీ, అంజి, సైదులు, రాము , చంద్రయ్య, వాసయ్య, యూత్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను చైతన్యవంతం చేయటమే కాంగ్రెస్ లక్ష్యం...




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2,(వుదయం ప్రతినిధి ),ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న "జై భీమ్ జై బాపు జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 7,8,9 వ వార్డులలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మా షకీర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నర్సారెడ్డి భూపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



ఏప్రిల్ 2 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, దురదపాడు గ్రామంలో కాసాని మంగేశ్వరావు, నాగప్రసాద్ బ్రదర్స్ నివాసం ఎదురుగా గల తాటివనంలో తెలంగాణ చత్రపతి శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాగుపల్లి, దమ్మపేట గ్రామాలకు చెందిన గౌడ బంధువులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాసాని నాగప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి, ప్రతీక అని, తెలంగాణ బహుజన వీరుడని, రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి సంవత్సరం వారి వర్ధంతి, జయంతి రోజున ఆ మహనీయుని స్మరించుకొని, పాపన్న ను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని సామాజిక వర్గాలతో కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కాసాని మంగేశ్వరరావు, నాగప్రసాద్, వంగల రాంబాబు, జై గౌడ్ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జీ నాయుడు రాధాకృష్ణ, నాగుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగాని నాగేశ్వరరావు,

నాయుడు సతీష్, మిడత శ్రీను, అశ్వారావుపేట గౌడ సంఘం సభ్యులు కొనకళ్ళ శ్రీను, పర్సా రామేశ్వరరావు, మిద్దె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటేరు సాంబయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన అంబేద్కర్ సేవా సమితి



పరకాల, ఏప్రిల్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల దళిత కాలనీకి చెందిన ఒంటెరు.సాంబయ్య అనారోగ్యంతో మరణించారు. అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో ఒంటెరు సాంబయ్య కు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఓదార్చి, సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దుబాసి వెంకటస్వామి,

కాంగ్రెస్ పార్టీ సీనియార్ నాయకులు బొచ్చు చిన్ని కృష్ణ, నరేందర్, రమేష్ ఒంటేరు వినయ్ కుమార్, రాజ్ కుమార్, రాజ్ ఒంటేరు సదానందం (గత్తరి) తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి.



బెల్లంపల్లి 2 ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని బెల్లంపల్లి పట్టణంలోని వివిధ పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ హరిక్రిష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వివిధ పత్రికలలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. అక్రిడియేషన్ కార్డు తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. అక్రిడిటేషన్ పేరుతో కొంత మందికే ఇంటి స్థలాలు కేటాయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే.సదానందం,ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే, కోశాధికారి కే.నవీన్,ఉపాధ్యక్షులు డి.భాస్కర్,ఐ.రమేష్ ప్రెస్ క్లబ్ సభ్యులుపాల్గొన్నారు.

# రేపు( 4వ ) ఉచిత మెగా వైద్య శిబిరం

**జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్**

బెల్లంపల్లి, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కాసిపేట మండలం ముత్యంపెల్లి గ్రామంలో గల రైతు వేదికలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం కోసం రేపు 4వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి, మెడిలైఫ్ ఆసుపత్రి వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. కాసిపేట మండల పరిధిలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, 4వ తేదీ ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రజల కొరకు త్రాగునీరు, నీడ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, శిబిరంలో సాధారణ వైద్య నిపుణులతో పాటు ఆర్థోపెడిక్, పిల్లల వైద్యులు, ఇతర వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



గద్వాల ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) బుధవారం గద్వాల మండలంలోని నల్లదేవుని గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, పురోగతిని జిల్లా అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణపు పనులన్నింటినీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపడుతున్న పనులపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయిన పనులకు అవసరమైన లక్ష రూపాయలను వెంటనే అందజేసేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమా దేవి, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ర్యాంకు సాధించిన ఆర్టీసీ బిడ్డలను సన్మానించిన ఎండి సజ్జనార్

## ఇది ఆర్టీసీకి గర్వ కారణం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) టీజీ పి ఎ స్సి గ్రూప్ 1 లో ర్యాంకులు సాధించిన ఆర్టీసి కార్మికుల బిడ్డలను బుధవారం హైదరాబాద్ లో యి ఎస్ ఆర్టీసి ఎండి.వి సి సజ్జనార్ ఘనంగా సన్మానించారు. నారాయణపేట ఆర్టీసి డిపోలో పని చేస్తున్న ఇద్దరు కార్మికుల కూతుళ్ళు టీ జి పి ఎస్సి గ్రూప్ 1 లో అసమాన ప్రతిభ కనబరిచి ఒకరు డిప్యూటీ కలెక్టర్ గా మరొకరు డీస్పీగా ఉద్యోగాలు సాధించారు.నారాయణపేట డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న ఎరుకలి శ్రీనివాస్ కూతురు మొదటి కుమారి వీణ 484.5 మార్కులతో 118 వ ర్యాంకు సాధించింది.మల్టీ జోన్ లో 3వ ర్యాంక్ సాధించింది. డిపోలో ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండ్ గా పనిచేస్తున్న వాహిద్ కూతురు షాహీమినా ఫైజ్ 126 వ ర్యాంక్ సాధించింది.వారిని వారి తల్లిదండ్రులను ఎం డి. సజ్జనార్ హైదరాబాద్ కు పిలిపించుకుని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సజ్జనార మాట్లాడుతు నారాయణపేట డిపో నుంచి ఇద్దరు,వనపర్తి డిపో నుంచి ఒకరు గ్రూప్ 1లో సత్తా చాటడం ఆర్టీసి కే గర్వకారణమని అన్నారు.ఆర్టీసి కార్మికులుగా తీరిక లేకుండా ఉద్యోగం చేస్తూ పిల్లల భవిష్యత్తుకి పాటుపడి వారిని తీర్చిదిద్దిన తల్లిదండ్రుల కృషి అభినందనీయం అన్నారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్ ఎం లు,ఈ డి.ఎం లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి

రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02(వుదయం ప్రతినిధి):బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లాకార్యాలయాల సమాదాయ భవనంలోని బి.సి.సంక్షేమ శాఖ కార్యాలయంలో బి. సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణవీరుడు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం. తెలంగాణలో మొగలాయి విస్తరణనుతొలిసారిగా అడ్డుకున్నది సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. అతిసామాన్యమైన జీవితం నుంచి అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగిన అని,కల్లుగీత కార్మికుడైన సర్దార్ సర్వాయి పాపన్న సైన్యాన్నిసమకూర్చుకుని, రాజులను ఎదిరించి, యుద్ధాలు చేసి, రాజ్యాలనుస్థాపించి, పరిపాలించడం చరిత్రలో ఓ అరుదైన విషయం అని అన్నారు.సర్వాయి పాపన్న యుద్ధంచిక్కంగా జరిగిన ఓ ఘటన నుంచి సొంత సైన్యాన్నిసమకూర్చుకుని మొఘలాయిలను ఎదురించిన మొట్టమొదటి తెలంగాణ రాజుసర్దార్ సర్వాయి పాపన్న అని, ఆ తర్వాత 33 రాజ్యాలనుస్థాపించాడన్నారు. జీవించినన్ని రోజులూ రాజుగానే జీవించాడన్నారు.అలాంటి అద్భుత వ్యక్తి మన తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శ ప్రాయుడనిఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.కేశురాం, కలెక్టరేట్ ఏఓ సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖఅధికారులు పి. రమేష్, వై. మాధవ రెడ్డి, కుల సంఘం నేతలు బోయపల్లి సుధాకర్‌గౌడ్, నర్సింహ గౌడ్, బంది రాజు గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూములను కబ్జాల నుండి రక్షించండి...

## : ఏబీవీపీ విద్యార్థి నాయకులు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2,(వుదయం ప్రతినిధి ),అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా చింతల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఐడిపిల్ సిగ్నల్స్ వద్ద నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యుడు మృత్యుంజయ మాట్లాడుతూ హెచ్ సి యు పరిధిలోని 400 ఎకరాలను కబ్జా చేయాలనే ప్రయత్నం మానుకోవాలి, జీవ వైవిధ్యానికి ప్రతీకైనా ఈ అటవీ ప్రాంతాన్ని కబ్జా చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కేటాయించడం సరైన నిర్ణయం కాదు అని, "లంగ్స్ అఫ్ హైదరాబాద్ " గా పేరుగాంచిన ఈ అటవీ ప్రాంతాన్ని నాశనం చేస్తూ భావితరాలకు భవిష్యత్తు లేకుండా ఎన్నో జీవరాశులకు గూడు లేకుండా చేసే ఈ నిర్ణయన్ని ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని లేనియెడల అన్ని యూనివర్సిటీలు ఏకమై ప్రభుత్వన్ని ప్రతిఘటించాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్, భాగ్యనగర్ సంయుక్త కార్యదర్శి వివేక్, కొంపల్లి నగర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్, మహేష్, మనోజ్, దేవేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



జన్నారం, ఏప్రిల్ 2(వుదయం విలేకరి) బడుగు బలహీన వర్గాల కు రాజ్యాధికారమే లక్ష్యం గా చివరి వరకు పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి ని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ముందుగా సర్వాయి పావన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, మోకు దెబ్బ మాజీ జిల్లా అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,అంబేద్కర్ సంఘ%శీ% మండల అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య, బీసీ సంఘ%శీ% జిల్లా నాయకులు కోడూరి చంద్రయ్య, కడార్ల నర్సయ్య,రాగుల శంకర్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు.



నర్సంపేట ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి రేషన్ షాప్స్ ఆవరణలో ముఖ్యఅతిథి బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించి అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని మరియు రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని, ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని అలాంటప్పుడు రేషన్ బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చెప్పుకుంటారు అని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆ తర్వాతనే రేషన్ షాపుల యొక్క ప్రారంభోత్సవాలుగాని ఇంకా ఇతర కార్యక్రమాలు అయినా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశార ఈరోజు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి 182 రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయాన్ని క్లుప్తంగా తెలిపే బోర్డ్లను అమర్చాలని పౌర సరఫరాల శాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్ధిరెడ్డి ప్రతాప్ రెడ్డి, గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్ల రామచందర్, మరియు జల్లి మధు, జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్, కొంపల్లి రాజు, ముఖిడే ప్రభాకర్, మహిళా మోర్చ నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, యువ మోర్చ జిల్లా నాయకులు అచ్చ దయాకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, మరియు దుగ్యల సమయ్య, జిల్లా ఎస్టీ మోర్చ నాయకులు బానోతు రాజేందర్ మరియు బానోత్ రమేష్, నర్సంపేట పట్టణ నాయకులు ఠాకూర్ విజయ సింగ్, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, పురాని దేవేందర్,కొండ బత్తుల క్రాంతికుమార్, చొప్పరి రాజేష్, తౌట%శీ% నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్ వివిధ మోర్చాల నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య ,అత్తను కొట్టిన కేసులో వ్యక్తి అరెస్టు



బెల్లంపల్లి, ఏప్రిల్02 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని అచ్చులాపూర్ గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన దాగం మల్లేష్ 38 సంవత్సరాలు అనే వ్యక్తి మద్యం మత్తులో భార్య అత్తను గాయపరిచినందుకు మల్లేష్ ను అరెస్టు చేయడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. 16.03.25 రోజు సాయంత్రం 5 గంటలకు దాగం మల్లేష్ మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడుతుండగా భార్య లావణ్య అత్త రాజు అడ్డుపడగా వారిని కబ్గిర గరిటతో వారి తలపై బలంగా కొట్టి గాయపరచడం జరిగింది. వారి ఫిర్యాధు మేరకు కేస్ నమోదు చేసి బుధవారం మల్లేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎలాంటి గొడవలు పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని రౌడీలగా వ్యవహరించి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# కొలిపాక రాజ్యలక్ష్మి కి ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులు



వరంగల్, ఏప్రిల్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ కొత్తవాడ శతరంజి చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక మధనయ్య గారి సతీమణి కీర్తిశేషులు రాజ్యలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ లో రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రసంగిస్తూజీవితాంతం పవిత్రమైన చేనేత వృత్తిని కొనసాగిస్తూ ఎందరికో మార్గదర్శకురాలిగా నిలిచిన చేనేత ముద్దుబిడ్డ రాజ్యలక్ష్మి జీవితం ధన్యమైందని, చేనేత వృత్తి పరిరక్షణకు ,కార్మికుల సంక్షేమానికి కృషి చేయడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణానంద శతరంజి చేనేత సహకార సంఘం అధ్యక్షులు పంతగాని శ్రీనివాస్,

పద్మజ్యోతి పరపతి సంఘం అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు, కాకతీయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాచబత్తుల కుమారస్వామి, మాజీ కార్పొరేటర్లు యెలుగం చిన్న భద్రయ్య, దామెర సర్వేశం, రాజ్యలక్ష్మి కుమారులు వెంకటేశ్వర్లు ,శ్రీహరి, బంధుమిత్రులు చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

# ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా నూతి సంతోష్



జన్నారం,ఏప్రిల్ 2(వుదయం విలేఖరి) లక్సట్టిపేట్ సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని అధ్యక్షులు చింత అభినయ్ తెలిపారు. బుధవారం లక్షెట్టిపేట పట్టణంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశాన్ని నిర్వహించారు.ప్రధాన కార్యదర్శిగా జన్నారం మండలానికి చెందిన నూతి సంతోష్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, ప్రదీప్, జాయింట్ సెక్రటరీగా సోక్రటీస్, అనిల్, కోశాధికారిగా శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

# కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



బెల్లంపల్లి, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సభవత్ మోతిలాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుర్గం రాజేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం.

**బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం తో మొక్కలు నాటించిన వన ప్రేమి.**





నర్సంపేట ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని కోర్టు లో నూతనంగా బార్ అసోసియేషన్ 2025 - 26 కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సీనియర్ న్యాయ వాదులందరూ కలిసి జూనియర్ సివిల్ జడ్జి కి నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసారు. జడ్జి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బార్ నూతన కార్యవర్గం చేత కోర్ట్ ఆవరణ లో వణ ప్రేమీ మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పింగిలి మాధవ రావు, అంబటి శ్రీనివాస్, తోగరు నరసింహారెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి, ఆర్ లక్ష్మీ నారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటురి రవి, కోశాధికారి దాస్యం రంగనాథ స్వామి, ఈ సి మెంబెర్స్ బొడ్డుపెల్లి అజయ్, మంకాలి ప్రభాకర్, నారగోని రమేష్, సిలువరు కిరణ్ కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్ కుమార్, పొనుగోటి అజయ్, బొట్ల పవన్, నాగుల రమేష్, కందకట్ల వీరేశ్, భూక్య సురేష్ తదిరులు పాల్గొన్నారు.

# తల్లి మృతితో అనాధలుగా మరిన పిల్లలు



మరికల్ ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): మండల కేంద్ర పరిధిలోని గాజులయ్య తాండకు చెందిన లక్ష్మి గత నెల 22వ తేదీన పాము కాటు కు మృతి చెందింది తల్లిదండ్రులు ఇద్దరు వాళ్లకి ఇద్దరు పిల్లలని రేణుక మహేష్ అనాధలుగా మారడంతో గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్ బుధవారం మరణించడంతో జిల్లా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలబాలికల సంక్షేమ కమిటీ లీగల్ అడ్వైజర్ కవిత గ్రామానికి వచ్చి విచారణ జరిపి శిశు సంక్షేమ హాస్టల్ కు తరలించారు

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

బెల్లంపల్లి, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన రవితేజ (23 )అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు . ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రవితేజ హైదరాబాదులో బీటెక్ చదువుతున్నాడని ఇటీవల కంటికి ఆపరేషన్ చేసుకొని విశ్రాంతి కోసం ఇంటిదగ్గర ఉండడం జరుగుతుందన్నారు. తనకంటిచూపునయమవుతుందో లేదో అనే బాధతో క్షీణిస్తూ ఇంట్లో ఎవరు లేని సమయంలో బుధవారం మధ్యాహ్నం ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోతున్నట్లు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వడం జరిగిందన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు వచ్చేసరికి ఫ్యాన్ కు ఉరివేసుకొని ఉండటంతో వెంటనే రవితేజను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడం జరిగిందన్నారు .యువకుడి మేనమామ అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# చంద్రుగొండ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

## తెల్ల రేషన్ కార్డు దారులకు ఫోర్టిఫైడ్ సన్నబియ్యం పంపిణి





అశ్వరావుపేట, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఈ నెల 14 వరకు పొడిగింపు నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన చేశారు అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ దుకాణాలలో దాదాపు రెండు లక్షల 91 వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా ఉచితంగా ఫోర్టిఫైడ్ రైస్ సన్నబియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఓ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గత నెల 31 వ తారీకు ఉగాది సందర్భంగా హుజూర్నగర్ లో ప్రారంభించిన నేపథ్యంలో ఈ రోజున చంద్రుగొండ మండలంలో పర్యటించి ముందుగా మండల కేంద్రం ప్రధాన సెంటర్లో మహనీయుల విగ్రహాలకు పూలదండలు వేసిన అనంతరం చంద్రుగొండ తిప్పనపల్లి గ్రామాలలో రేషన్ దుఖానాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా ప్రారంభించి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రైతు ఆర్థికంగా బలోపేతం అవ్వాలనే ఆకాంక్షతో తెలంగాణ ప్రభుత్వం సన్నరకం వరిధాన్యం గిట్టుబాటు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించి కొనుగోలు చేసింది ఆ విధంగా కొనుగోలు చేసిన ధాన్యం ద్వారా వచ్చిన బియ్యాన్ని ఉచితంగా ఒక్కొక్క లబ్ధిదారుడికి 6 కేజీల చొప్పున పంపిణీ చేయాలని గొప్ప ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చి 6000 కోట్ల రూపాయలు కేటాయించి ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ఆలోచనతో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈనెల 5వ తారీఖు తో దరఖాస్తు చేసుకోవటానికి గడువు ముగియనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం గడువును ఈనెల 14వ తారీకు వరకు పొడిగిస్తూ ఆదేశించిందన్నారు గ్రామ మండల జిల్లాస్థాయి నాయకులు నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కల్పించి రాజీవ్ యువ వికాసం పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు సహకరించాలన్నారు మండల పరిధిలో ఉన్న బెండలపాడు గ్రామం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనందున రెండవ విడత నిర్మించబోయే ఇండ్లకు భూమి పూజ చేశారు అనంతరం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 26 చెక్కులను లబ్ధిదారులకు అందించి వారి యోగక్షేమాలు తీసుకున్నారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కె.ప్రసన్న, ఆర్ఐ షేక్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం.

ఏప్రిల్ 2 భూపాలపల్లి ప్రుదయం ప్రతినిధి. భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ ఆదేశానుసారం రామక్రిష్టాపూర్(టీ) గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల సదయ్య ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు రాష్ట్రంలో పేద ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు అనంతరం ముఖ్యమంత్రి శాసనసభ సభ్యుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు

ఈ కార్యక్రమంలో టేకుమట్ల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ సీనియర్ నాయకులు కట్ల లక్ష్మయ్య అచ్చ రవీందర్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి వై నాల



యశ్వంత్ మండల యువజన నాయకులు బొంద్ల మహేష్ బండెల మనోజ్ కొడగాని నవీన్ నరాల రాజు రేషన్ డీలర్ నన్నపు శంకరమ్మ సంపత్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు .

# ఆశిరెడ్డి పల్లె గ్రామంలో మొక్కజొన్న నూజివీడు సీడ్స్ వారి రైతు క్షేత్ర ప్రదర్శన .



ఏప్రిల్ 2 భూపాలపల్లి ప్రుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామంలో గల కే శ్రీలత అనే మహిళ రైతు మొక్కజొన్న చేసులో వ్యవసాయ రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించడం జరిగిందని ఏ ఎస్ ఎం కృష్ణారావు తెలియజేశారు ఈ సందర్భంగా రైతులతోని తను మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ గురించి వివరించారు.%బీ వీ ఎ% 8448 ప్రతిభను. ను సాగు చేసిన కె . శ్రీలత మొక్క జొన్న చేసులో %బీ వీ ఎ% 8448 ప్రతిభను ను రైతులకు చూపించటం జరిగింది. రైతులు అధిక దిగుబడి సాధించినందుకు శ్రీలత ని అభినందించారు . ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఎం కృష్ణారావు మాట్లాడుతూ. ఖరీఫ్ రకాలు మరియు వాటి ప్రాధాన్యతను వివరించారు .సాధారణ పత్తి సాగు కంటే . హెచ్ డి పి ఎస్ (సాలు పత్తి) పత్తి ని సాగు చేయటం వలన .సిరి ,విజేత,నవనీత్. సాలు పత్తి కి అనువైన రకాలు .90X30 సెంటీమీటర్ దూరంలో విత్తనలు నట్టటం వలన 14520 మొక్కలు రావటం జరుగుతుంది. 45 – 50 రోజుల వ్యవధిలో ఒక్కసారి ,60–65 రోజుల వ్యవధిలో ఒకసారి మెపిక్వాట్ క్లోరైడ్ అనే మందును స్ప్రే చేయటం వలన మొక్కలు సమాంతరంగా పెరగటమే గాక పత్తి నాణ్యత బాగుంటుంది. భవిష్యత్తులో యాంత్రీకరణ వ్యవసాయం కి అనుకూలంగా ఉంటుంది అదే కాకుండా నేల రోజుల ముందు పంట చేతికి రావటం వలన గులాబి రంగు పురుగు నీ నివారించవచ్చు మరియు సకాలంలో సాగు చేయటం వలన రెండో పంటకు అనుకూలంగా ఉ ంటుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం రాజు ,స్థానిక డీలర్లు మరియు వంద మంది రైతులు పాల్గొన్నారు .

# డిగ్రీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి



హనుమకొండ, ఏప్రిల్ 02(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బిఏ, బీకాం, బీఎస్సీ నాలుగవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమైనవి. పరీక్షల నిర్వాహ విధానాన్ని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య, సుంకరి జ్యోతి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సుధీర్, అధ్యాపకుడు డాక్టర్ సాయి చరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని, పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడుతున్నాయని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో గల రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తహసిల్దార్ సంగ్రామ్, పరమేశ్ యాదవ్, పద్మ శ్యామ్ రావు, ఐలేష్, రాజు, మహీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): కబడ్డీ క్రీడా పోటీలో అద్భుతమైన ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి శిక్షణకు ఎంపికైన కబడ్డీ క్రీడాకారుని ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన సాలా అర్జున్ ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించి..రాష్ట్ర స్థాయి కబడ్డీ కబడ్డీ శిక్షణకు ఎంపికయ్యారు. తన విజయానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని యువ క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారుడు పండు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నాగార్జునసాగర్, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): గుర్రంపోడ్ మండల కేంద్రంలోని శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి 8వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, దేవాలయ చైర్మన్ పానుగుల వెంకన్న, కాటేపల్లి రాములు, నరేష్, గుర్రంపోడ్ మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై కృష్ణయ్య

నార్కెట్పల్లి, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): మాదుగుల పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై చలివేంద్రాన్ని ఎంపీడీవో తిరుమల స్వామితో కలిసి ఎస్సై కృష్ణయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కావడంతో బాటసారులకు ఇబ్బందులు కలగకుండా ఇలాంటి చక్కటి అవకాశం కల్పించినందుకు గ్రామపంచాయతీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పశు వైద్య శిబిరాలతో రైతులకు మేలు:

నల్లగొండ, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మేలు కలగనుందని, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. హాలియా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత రైతులు తమ పశుసంపదకు కావలసిన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నకిలీ మద్యం ముఠా గుట్టు రట్టు

దేవరకొండ, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి):నకిలీ మద్యం ముఠా గుట్టును టాస్క్ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. రాత్రి నాంపల్లి మండలం గానుగపల్లి శివారులోని ఓ పండ్ల వ్యాపారి తోటలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి సుమారు 1580 లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ స్పిరిట్ తో నకిలీ మద్యం తయారు చేసి నాంపల్లి పరిసర ప్రాంతాల మండలాలలో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల వైన్ షాపులకు బెల్ట్ షాపులకు నకిలీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యం సీసాలలోనింపి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం.

# సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు పాపన్నగౌడ్

భువనగిరి, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): భువనగిరి నుండి ఎన్నో పోరాటాలు చేసి సమ సమాజ స్థాపన కోసం, బడుగు, బలహీన అణ్ణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాటం చేసిన మహనీయుడు సర్దాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే అన్నారు. గౌడ్ వర్ధంతిని కామారెడ్డి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ నిర్వహించింది. సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, చందర్ నాయక్ లు హాజరయ్యారు.

# మానవ అక్రమ రవాణాకు పాల్పడడం నేరం

మహేశ్వరం, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శ్రమ దోపిడీ, అవయవాలు మార్పడం, లైంగిక దోపిడీ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజేశ్వరి, సీసీలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందచేత

రాజేంద్రనగర్, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్లో ఆర్జెట్ లక్ష్మిగూడలో నివసించే అగు మామిడి ఎల్లయ్యకు బుధవారం సీఎం సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా 25 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వారి అనుచరులు అందజేశారు. ఈ సందర్భంగా అగు మామిడి ఎల్లయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

ఆదిలాబాద్, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. ఆఖరి రోజున కేంద్రాల వద్ద విద్యార్థుల సందడిగా కనిపించారు. గత నెల 21 నుండి పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోలేదు. ఈ సందర్భంగా పరీక్షా అనంతరం కేంద్రాలనుండి విద్యార్థులు ఉత్సాహంగా బయటికి వచ్చారు. తమ స్నేహితులతో సందడిగా గడిపారు.

# ముస్లీం మైనారిటీ ఆధ్వర్యంలో సన్మానం




లక్సెట్టిపేట, ఏప్రిల్ 02: (ప్రుదయం ప్రతినిధి): పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఉపవాస సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు రకాలుగా సేవలందించిన పలు ప్రభుత్వ విభాగాల అధికారులకు బుధవారం ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ లో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, పోలీస్ శాఖలు సహకరించాయన్నారు. ప్రతి సంవత్సరం లక్సెట్టిపేటలో మత సామరస్యం వెల్లివిరుస్తోందని వివరించారు. అనంతరం విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ నవాబ్ ఖాన్, నాయకులు అబ్బు భాయ్,అన్వర్ ఖాన్, జమీర్, ఇషాక్, ఇలియాస్, అన్వర్ షా ఖాన్, గుత్తికొండ శ్రీధర్, సూరం చంద్రమౌళి, సజిల్ అంజుమ్, రియాజ్, మున్నా, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మృతితో పిల్లలు అనాధలయ్యారు



మరికల్ ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): మండల కేంద్ర పరిధిలోని గాజులయ్య తాండకు చెందిన లక్ష్మి గత నెలలో 22 తేదీన పాముకాటుతో మృతి చెందింది ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు ఆ గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్ బుధవారం శిశు సంక్షేమ శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో జిల్లా బాలబాలికల శాఖ సంరక్షణ కమిటీ అడ్వైజర్ కవిత ఆ గ్రామానికి వెళ్లి తల్లిదండ్రుల గురించి విచారించి రేణుక మహేష్ జిల్లా శిశు శాఖ సంరక్షణకు పంపినారు

# ప్రాజెక్టు ద్వారా నీరు అందించాలని రైతుల ధర్నా

ముథోల్, ఏప్రిల్02(ప్రుదయం ప్రతినిధి): దస్తురాబాద్ మండలం దేవునిగూడెం గ్రామానికి చెందిన రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. తమకు కడెం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు అందకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కడెం మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు సుమారు 60 మంది రైతులు ధర్నా చేపట్టారు. అధికారులు స్పందించి పంట పొలాలకు నీరు అందించాలని కోరుతున్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం.

## అన్నదాతల సంక్షేమం, ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: సూరం శెట్టి కిషోర్



మధిర ఏప్రిల్ 2 (ప్రుదయం ప్రతినిధి ) రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు.సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం మధిర మండలం తొర్లపాడు గ్రామం నందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,

మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క అందిస్తున్నారని అన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యాన్ని అందించాలనే గొప్ప ఆలోచనా సంకల్పం తో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందన్నారు, దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బలరాది సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు చేర్పోలు కృష్ణ, తొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాశీబోయిన లక్ష్మణ్ రాజు, వాసిరెడ్డి రవికుమార్,

వాసిరెడ్డి వెంకటరావు, బొప్పిల వీర వెంకయ్య, కాశీబోయిన శేషు కుమార్ వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యనారాయణ, వాసిరెడ్డి కోటేశ్వరరావు ,బొప్పిల్ల వీర వెంకయ్య, దర్శనాల వెంకటేశ్వర్లు రామారావు, కుమారి బసవమ్మ సురేష్ సీతయ్య బాబు ప్రవీణ్ తదితరులు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేశారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



లక్షెట్టిపేట, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధి లోని 9 వార్డ్ లో దర్శనాల నర్సవ్వ, కంచర్ల రాజేశం, అదేవిధంగా మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడు చిప్పకుర్తి నారాయణ తండ్రి చనిపోయిన విషయం తెలిసి బుధవారం మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు రంగపేట లోని వారి ఇంటికి వెళ్లి చిప్పకుర్తి ఆశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం.

మధిర ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) మధిర సేవాసమితి ఆధ్వర్యంలో సేవానమితి కోశాధికారి లింగంపల్లి అప్పారావు మనవడు లింగంపల్లి లోహిత్ జన్మదిన వేడుకలను మధిర పట్టణంలోని ఆదరణ సేవ ఫౌండేషన్ లోని అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి అజయ్ కుమార్ మాట్లాడుతూ మిత్రుడు లింగంపల్లి అప్పారావు ఎప్పుడు ఉత్సాహంగా హుషారుగా కార్యక్రమంలో పాల్గొంటారని అదేవిధంగా ఆయన మనవడు కూడా ఆయన బాటలో నడిచి తాతకు మంచి పేరు ప్రత్యేకలు తీసుకురావాలని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మదిర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేయడం అభినందించారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, సామినేని రామనాథం, బాణాల శంకరచారి, చెదే రామ





కోటేశ్వరరావు,చల్లా సత్యనారాయణ, చలవాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, పబ్బతి జగదీష్ ఆర్టిఏ ఏజెంట్, దాచేపల్లి రాము, ఒట్టే సైదులు, (ఇన్ స్టైల్) యలమద్ది రాము, ఎస్కే ఖాదర్, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ.

### ధనవంతులు తినే తిండి పేదవారికి అందాలనేది ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

భూపాలపల్లి ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ధనవంతులు తినే తిండి పేదవారికి అందాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వము రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతోటి ఈ



కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. యొక్క పథకాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి. మల్లయ్య తాజా మాజీ వార్డు మెంబర్ వెలిశెట్టి సురేష్ . జక్కుల మధునయ్య మారం రామచంద్రారెడ్డి జెట్టి రాజయ్య మైస. సదయ్య రేషన్ షాప్ డీలర్స్ శేషాద్రి మరియు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు.



భూపాలపల్లి ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి 315 వర్ధంతికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు తదనంతరం నివాళులర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుపొన్నం బిక్షపతి గౌడ్ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్ హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని 350 సంవత్సరాల క్రితమే స్థాపించి అణగారిన వర్గాలకు రాజ్యాధికార కాంక్ష భావితరాలకు తెలియజేసిన బహుజన నాయకుడని తన రాజ్యంలో 21కోటలను కట్టించి బహుజన బిడ్డలను రాజులుగా చేసి గోల్కొండ కోట నుండి పరిపాలన సాగించిన చక్రవర్తిగా తెలంగాణ గడ్డపై పరాయి పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ మొగలుల దండయాత్రలను తరిమికొట్టిన పోరాట యోధుడని భూమిని భుక్తిని అగ్రవర్ణాల చెర నుంచి విడిపించిన గొప్ప రాజనీతిజ్ఞుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్రంలో ఏదైనా ఒక చరిత్రత్మక కట్టడానికి ఒక ప్రాంతానికి ఆయన పేరు పెట్టాలని చరిత్రను వారసత్వాన్ని కనుమరుగు చేయాలనుకుంటున్నా అగ్రవర్ణాల పార్టీలను రాబోయే రోజులలో ఓటు అనే ఆయుధంతో భూస్థాపితం చేస్తామని ఆ మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజ్ కుమార్ భూపాలపల్లి మండల అధ్యక్షులు బుర్రి కుమారస్వామి మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సునీల్ టేకుమట్ల మండల అధ్యక్షులు సంగి రవి వర్మ చిట్యాల మండల నాయకులు దేవేందర్ ఘనపూర్ మండల నాయకులు జీడి రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ.



రంగారెడ్డి జిల్లా ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం చందా నగర్ లోని జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్ నందు శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరికె పూడి గాంధీ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ప్రజా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ కలిగిన లబ్ధిదారులు అందరూ సన్న బియ్యంతో సంతృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ సన్న బియ్యం పథకం ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 06 కేజీలు చొప్పున అందిస్తున్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.బి.సి. ఛైర్మన్ జయపాల్ యాదవ్, జిల్లా పౌర సరఫరాల అధికారి జి.శ్రీనివాస్, సివిల్ సప్లయ్ మేనేజర్ గోపీకృష్ణ, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న మధిర ఆర్టీసీ కండక్టర్



మధిర ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) బుధవారం నాడు మధిర డిపో %ూ04ఖదీ%0369 పల్లెవెలుగు బస్సు విజయవాడ నుండి మధిర వస్తుండగా ఒక ప్రయాణికుడు పేరు అల్లూరి వెంకట కృష్ణ రావు వయస్సు 33 సంవత్సరాలు ఎర్రుపాలెం నుండి మధిర కు ప్రయాణం చేస్తూ తన యొక్క పర్సు ను బస్సులో మర్చిపోయినారు.బస్సు బస్టాండ్ కి వచ్చిన తర్వాత పర్సు బస్సు లో పడి ఉండడం గమనించిన కండక్టర్ E . రాధిక పర్సు చూడగా అందులో ఉనట్లు గమనించి ప్రయాణికుడి కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి డిపో అధికారుల సమక్షంలో లో ప్రయాణికుడుకి ఆ పర్స్ ను అందజేయడం జరిగింది. పోయిన పర్సు ను అందజేసినందుకు కండక్టర్ రాధిక కు, డిపో మేనేజర్ కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది .

## వేంసూరు మండలంలో ఘనంగా పాపన్న గౌడ్ 315వ వర్ధంతి



సత్తుపల్లి మార్చ్ 2 (వుదయం ప్రతినిధి)బహుజన విప్లకారుడు. గోల్కొండ కోట మీద బహుజన్ల జెండా ఎగరవేసిన ఘనుడు తెలంగాణ సామ్రాజ్య యోధుడు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా వేంసూరు, కుంచపర్తి గాంధీ సెంటర్లో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వేంసూరు మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయుడు. వెంకటేశ్వరరావు గౌడ మరియు మండల కార్యదర్శి వీరంకి. వెంకటేశ్వరరావు జమ్ముల కోటీ స్వామి, జమ్ముల సత్యనారాయణ, జమ్ముల ముత్యం, జమ్ముల నాగేశ్వరరావు, జమ్ముల రామారావు, జమ్ముల రాంబాబు, జమ్ముల బాబుజి, జమ్ముల శ్రీనివాస్ గౌడ్, మోటపోతుల శ్రీనివాసరావు, ఇజ్జిగాని శ్రీనివాసరావు, జమ్ముల మణికంత, జమ్ముల రాహుల్ సాయి పాల్గొన్నారు .

## ఊరుకొండ పేట గ్యాంగ్ రేప్ ఘటనలో సంచలన విషయాలు

కల్వకుర్తి ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది, ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ,



మహిళపై ఏడుగురు సామూహిక అత్యాచారంనిందితులను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు

శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులుఆలయ సమీపంలో ఆమె బంధువు చేతులను కాళ్లను కట్టేసి మహిళపై అత్యాచారంఅత్యాచారం తర్వాత బాధితులను భయపెట్టిన నిందితులుఈ విషయం బయటికి చెబితే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరింపులుమహిళపై దారుణంగా వ్యవహరించిన నిందితులపైపలు సెక్షన్ల కింద కేసులు నమోదునిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

నిందితుల పేర్లు
1)మహేష్ గౌడ్,
2)సాదిక్ బాబా,
3)హరీష్ గౌడ్,
4)మణికంఠ గౌడ్,
5) మారుపాకుల ఆంజనేయులు గౌడ్,
6)మట్ట ఆంజనేయులు గౌడ్,
7) కార్తీక్

రిమాండ్ తర్వాత మరిన్ని సాక్షాదారాల కోసం కస్టడి కోరనున్న పోలీసులు.

## పేదవారింట్లో సన్నబియ్యం వండాలి...

### పేదలు కడుపు నిండా తినాలి...
### ప్రతిరోజు పండగ కావాలి...
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) పేదవారింట్లో సన్న బియ్యం వండాలి పేదవారు కడుపునిండా తినాలి ప్రతిరోజు పండగ కావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు తెలిపారు

ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ 19వ 31వ వార్డులలో గల రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 19వ వార్డు ఇంచార్జ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ 31వ వార్డు ఇంచార్జ్ వసీం లతో కలిసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలో అమలు చేయడమే కాకుండా పేదవారు కడుపునిండా తినాలనే ఉద్దేశంతో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం ఏ నయీమ్ 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వసీం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రేషన్ డీలర్లు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం ఎన్నిక



లక్షెట్టిపేట, ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) : లక్షెట్టిపేట సర్కిల్ దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలాల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఐబీ విశ్రాంత భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింత అభినయ్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జన్నారం మండలానికి చెందిన నూతి సంతోష్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, ప్రదీప్, జాయింట్ సెక్రటరీలుగా సోక్రటీస్, అనిల్, కోశాధికారిగా శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు వై శ్రీనివాస్, ఎర్రం తిరుపతి, పేరం రమేష్, నిజామోద్దీన్,గడ్డం వినీత్, ఆకుల కిరణ్,ముస్తఫా, బుర్ర శ్రీనివాస్, రాజేష్, రమేష్, సతీష్, అనిల్, మహేష్, కుమార్, అజ్మాత్, మహేందర్ పాల్గొన్నారు.

## 108 సిబ్బంది సేవలు వెలకట్ట లేనివి ఘనంగా ఈఎంటిస్ డే వేడుకలు

### జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్





జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) : అంతర్జాతీయ ఈఎంటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జగిత్యాల జిల్లాలో మాతా శిశు ఆసుపత్రిలో 108 జిల్లా మేనేజర్ రాము ఆధ్వర్యంలో ఈఎంటిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పాల్గొని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఈఎంటిస్ డే పురస్కరిం చుకొని వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,అత్యవసర



పరిస్థితిలో క్షతగాత్రులకు ప్రాణదాతలు మీరే అని,108 సేవలు వేల కట్టలేనివి అని కొనియాడారు.సిబ్బంది అంకిత భావంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండి క్షత గాత్రులకు సేవలు అందిస్తూ,గర్భిణీలకు డెలివరీ చేస్తూ ఆపత్కాలంలో ఆపద్బాంధవులుగా ఉండి ఆసుపత్రికి తరలించి సేవలు అందిస్తున్నారని అభినందించారు. ఎల్లవేళలా 108 సిబ్బందికి తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉన్నామని,మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఈఎంటి అవార్డ్ అందుకున్న ఈఎంటిని శాలువాతో సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో డా.ఏ. శ్రీనివాస్,ఎడి కుమార స్వామి, సూపరింటెండెంట్ జగదీశ్వర్,హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజేశం, హెచ్ఈఓ శ్రీధర్,108 పైలట్స్, ఈఎంటీస్ పాల్గొన్నారు.

## పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా

పెద్దపల్లి, ఏప్రిల్02(వుదయం ప్రతినిధి): పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుతో కలిసి ప్రారంభించారు. అన్ని రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతినెల సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు.

## సన్న బియ్యంతో సామాన్యుల కడుపు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ తో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కడుపు సామాన్యుల కడుపు నింపుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు ఇందులో భాగంగా కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మండలంలోని పలు గ్రామాల్లో గల రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం లో ఇట్టి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగానే బుధవారం కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మెట్పల్లి మండలాలలో పలు గ్రామాల్లో ఇట్టి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు సామాన్యులు కూడా సన్న బియ్యం తినాలని ఆలోచనతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ

కార్యక్రమం చేపట్టడం జరిగిందని కావున ప్రతి ఒక్క లబ్ధిదారులు ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొని రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియాన్ని ప్రతి ఒక్కరూ లబ్ధిదారులు తీసుకెళ్లాలని కోరారు అనంతరం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్






## మార్చి జీఎసటీ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లు

ఈ ఏడాది మార్చి నెలలోనూ జీఎస్‌టీ వసూళ్లు పెరిగాయి. గత నెల మొత్తానికి ఈ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 9.9 శాతం ఎక్కువ. మార్చి నెల మొత్తానికి సీజీఎసటీ రూపంలో రూ.38.100 కోట్లు, ఎస్‌జీఎసటీ రూపంలో రూ.49,900 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎసటీ రూపంలో రూ.95,900 కోట్లు, జీఎసటీ సెస్సు రూపంలో రూ.12,300 కోట్లు వసూలయ్యాయి. రిఫండ్స్ తీసివేస్తే గత నెల మొత్తానికి నికరంగా జీఎసటీ వసూళ్లు రూ.1.76 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 7.3 శాతం ఎక్కువ. 2024-25లో రూ.22.08 లక్షల కోట్లు మార్చి ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి చూసినా జీఎసటీ వసూళ్లు రూ.22.08 లక్షల కోట్లకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 9.4 శాతం ఎక్కువ. రిఫండ్స్‌ని తీసివేసినా 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.19.56 లక్షల కోట్ల జీఎసటీ వసూలైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 8.6 శాతం ఎక్కువ. గత నెల జీఎస్‌టీ వసూళ్లు దేశవ్యాప్తంగా 9.9 శాతం పెరిగినా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం పెద్దగా ఎదుగుబొదుగూ లేదు. రెండు రాష్ట్రాల నుంచి గత నెల రూ.9,434 కోట్ల జీఎస్‌టీ వసూలైంది. ఇందులో ఏపీ నుంచి రూ.4,033 కోట్లు, తెలంగాణ నుంచి రూ.5,401 కోట్లు వసూలయ్యాయి. గత ఏడాది ఇదే కాలం తో పోలిస్తే ఏపీలో వసూళ్లు ఒక శాతం పడిపోగా తెలంగాణాలో జీరో శాతం వృద్ధి రేటు నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) మొత్తానికి చూసినా ఏపీలో 1.2 శాతం పెరిగి రూ.44,825 కోట్లకు, తెలంగాణాలో 5.1 శాతం వృద్ధి రేటుతో రూ.62,987 కోట్లకు చేరాయి.

## ఆటో పరిశ్రమకు గుడ్‌న్యూస్..

### కీలక నిర్ణయం దిశగా భారత్..!



భారతదేశం- అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకోవచ్చు. అమెరికన్ ఆటో విడిభాగాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం వీటిపై 10 శాతం నుండి 15 శాతం వరకు కస్టమ్స్ సుంకం విధిస్తున్నారు. దీని సగటు రేటు 11 శాతం. అమెరికా ఆటో విడిభాగాల ధర ఎక్కువగా ఉండటం వల్ల వాటిపై సుంకాలను తొలగించినప్పటికీ, భారత మార్కెట్లో దేశీయ పరిశ్రమకు ఎటువంటి హాని జరగదని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇటీవల భారతదేశం - అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చర్చ జరిగింది. దీనిలో ఆటోమొబైల్స్ కంటే ఆటో విడిభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక, ప్రభుత్వం అధికారులు తెలిపిన ప్రకారం.. భారతదేశం అమెరికా నుండి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించే విషయాన్ని కూడా పరిశీలిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ అడుగు వేస్తున్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు 7 బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను అమెరికాకు ఎగుమతి చేస్తుంది. ఇది మొత్తం ఎగుమతుల్లో మూడో వంతు. అదే సమయంలో భారతదేశం అమెరికా నుండి వి1.5 బిలియన్ల విలువైన ఆటో విడిభాగాలను దిగుమతి చేసుకుంటుంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశం దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే, అది వాణిజ్య సంబంధాలను మరింత సమతుల్యం చేయగలదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం ఆటో విడిభాగాల దిగుమతి సుంకం ప్రణాళిక ప్రభావాన్ని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ అంశంపై గత వారం న్యూఢిల్లీలో రెండు దేశాల అధికారులు సమావేశమయ్యారు. అక్కడ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మరింత వ్యూహంపై అంగీకారం కుదిరింది. దీని కింద రాబోయే వారాల్లో ఒక రౌండ్ వర్చువల్ సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి దశను 2025 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## దేశంలో ఈరోజు బంగారం ధరలు..



మన దేశంలో పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంటుంది.. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఇక వెండి విషయానికొస్తే.. . ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,14,100 వద్ద ఉంది. అయితే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వెండి ధర కాస్త తక్కువగానే ఉన్నట్టుగా తెలుస్తోంది. మన దేశంలో పెట్టుబడులకు ఎన్నో ఆప్షన్లు ఉన్నాయి. అయితే, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం ఎక్కువ మంది బంగారం లేదా వెండి వంటి లోహాలు, స్థిరాస్తి రంగాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. మరీ ముఖ్యంగా బంగారం అయితే ఎక్కువగా కొంటూ ఉంటారు. అలాగే, ఇటీవలి కాలంలో పసిడి పరుగులు తట్టుకోలేని ప్రజలు వెండిపై ఆసక్తిని చూపుతున్నారు. దీంతో వెండి ధరలు కూడా పై పైకి పాకుతూనే ఉన్నాయి.

ఈ క్రమంలోనే ఏప్రిల్ నెల ఆరంభం నుంచే బంగారం ధర సరికొత్త రికార్డును సృష్టిస్తోంది. బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో భారీగా పెరుగుతోంది. బంగారం ధర భారీగా పెరగడానికి గల కారణాలు..అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ట్రేడ్ వార్ కారణంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి సరికొత్త టారిఫ్ ప్లాన్లను ప్రకటిస్తానని ముందే చెప్పారు. దీంతో ఆర్థిక మార్కెట్లు అన్నింటిలోనూ భయం నెలకొంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్లు సైతం భారీ పతనం దిశగా వెళ్తున్నాయి. ఈ దెబ్బతో బంగారం ధర కొండెక్కి కూర్చుంది. భారతదేశంలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,285లు ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.8,511లుగా ఉంది. అలాగే, 18 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ. 6,964.ల ధర పలుకుతోంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,260 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,000 వద్ద ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది.



## మార్కెట్లలో టారిఫ్‌ల అల్లకల్లోలం

దలాల్ స్ట్రీట్‌లో అమెరికా ప్రతీకార సుంకాల భయాలు అల్లకల్లోలం సృష్టించాయి. ఈ దెబ్బతో ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి రోజు మంగళవారం ఒక్క పూటలోనే రూ.3.44 లక్షల కోట్ల మదుపర్ల సంపద హరించుకుపోయింది. ట్రంప్ నిర్ణయాలు ముఖ్యంగా ఐటి కంపెనీల ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయనే అంచనాలు ఆ రంగం షేర్లను కుప్పకూలేలా చేశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 1,390 పాయింట్లు లేదా 1.80 శాతం పతనమై 76,024కు పడిపోయింది. సెన్సెక్స్ 76,882.58 పాయింట్ల నష్టం వద్ద ప్రారంభం కాగా.. ఓ దశలో 75,912 కనిష్టాన్ని తాకింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ-50 సూచీ 353.65 పాయింట్లు లేదా 1.5 శాతం కోల్పోయి 23,166కు దిగజారింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.44 లక్షల కోట్లు ఆవిరి.. రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. మరోవైపు చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురు దిగుమతి ప్రధాన దేశంగా ఉండటంతో ధరల పెరుగుదల మార్కెట్లపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాలను చవి చూశాయి.

హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. విఐలో కేంద్రం తన వాటాను 22.6 శాతం నుంచి 49 శాతానికి పెంచకునేందుకు అంగీకరించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు 20 శాతం మేర లాభపడ్డాయి. ఎన్ఎస్ఇలో 20.15 శాతం ఎగిసి రూ.8.17 వద్ద ముగిసింది.

## గాల్లో ఎగిరే ట్యాక్సీలు వచ్చేశాయ్..

### ప్రత్యేకతలు తెలిస్తే మైండ్ బ్లాంక్



గాల్లో తేలిపోయే టెక్నాలజీ వచ్చేసింది. హాయిగా..హుషారుగా గాల్లో చక్కర్లు కొట్టే వండర్ ఫుల్ ఫీల్‌ను సొంతం చేసుకోవాలనుకుంటే చలో చైనా అనాల్సిందే. ఇలా గాల్లో ఎగిరే ట్యాక్సీలకు చైనా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఎన్..చైనాలో పైలట్ అవసరంలేని ఫ్లయింగ్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తున్నారు . అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అందుకు అనుమతిని కూడా ఇచ్చేసింది . ఆకాశ వీధిలో ఎంచక్కా చక్కర్లు కొడుతోన్ ఎగిరే ట్యాక్సీల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది.మామా ..ఇట్టాంటి ట్యాక్సీలు మన దగ్గర ఎప్పటికి వస్తాయంటూ కామెంట్ల మోత కూడా మోగుతోంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ , క్వాంటమ్ కంప్యూటింగ్, వంటి వాటితో పాటు తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్.. ఫ్లయింగ్ కార్లను ప్రమోట్ చేస్తోంది చైనా . ఈహ్యాంగ్ హోల్డింగ్స్, హెఫీ హే రెండు ఎయిర్ లైన్ సంస్థలు ఫ్లయింగ్ ట్యాక్స్ పర్మిషన్ దక్కించుకున్నాయి. అర్బన్ ఏరియాల్లో , టూరిస్ట్ స్పాట్లలో ఫ్లయింగ్ ట్యాక్సీల సందడి అల్రెడీ మొదలైంది.

స్థానికులే కాదు విదేశీయులు కూడా ఫ్లయింగ్ ట్యాక్సీలను చూసి ఫిదా అవుతున్నారు. గమ్మత్తుగా వుందని గాల్లో తేలిపోతున్నారు. గాల్లో ఎగిరే వాళ్లకు ఆనందం. ఫ్లయింగ్ ట్యాక్సీ ఆపరేటర్లకు ఆదాయమే ఆదాయం. ఆదిలోనే క్రేజ్ అదిరిపోతుంది. ఫ్లయింగ్‌ట్యాక్స్ ప్రాజెక్ట్‌తో దండిగా రాబడి పెంచుకునేలా ప్రమోషన్ పై ఫోకస్ పెట్టింది చైనా. గాల్లో ఎగిరే ఈ ఫ్లయిట్లను చూసి అబ్బురపడిన అరబ్బులు అల్రెడీ బారీగా ఆర్డర్లు ఇచ్చారనేది టాక్.

## పెరిగిన 900 రకాల మందుల ధరలు



దేశంలో 900 రకాల ఔషధ ధరలు తాజాగా పెరిగాయి. వీటిలో యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, గుండె జబ్బులు, మధుమేహానికి సంబంధించిన అత్యవసర మందులున్నాయి. పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. 2023తో పోల్చితే 2024లో నమోదైన టోకు ద్రవ్యోల్బణం సూచీ ఆధారంగా ఔషధ ధరలను గరిష్టంగా 1.74 శాతం పెంచినట్లు ఎన్‌పిపిఎ వెల్లడించింది. యాంటిబయాటిక్ అజిత్రోమైసిన్ 250 ఎంజి ఒక్కో టాబ్లెట్ [redacted]
రూ.23.9 [redacted]
యాసిడ్ [redacted]
ఒక్కో ఎ [redacted]
నిర్ణయించ [redacted]
గరిష్ఠ ధర [redacted]
ఒక టాబ్లెట్ [redacted]
ధర రూ. [redacted]
డపాగ్లిఫ్లోజ [redacted]
గ్లిమెపిరైడ్ [redacted]

# జాతీయం – అంతర్జాతీయం

## రాజకీయాలు నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు



ప్రధాని నరేంద్రమోడీ వారసత్వం గురించి మహారాష్ట్ర అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన రాజకీయ జీవితంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ' నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. పార్టీ నన్ను యూపీ ప్రజల కోసం నియమించింది.న అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్నాను. ఇక పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు.వాస్తవానికి నేను ఒక యోగిని.' అని ఆయన పేర్కొన్నారు. ప్రతిపనికి ఒక కాలపరిమితి ఉంటుందని, అదే విధంగా తన రాజకీయ జీవితానికి కూడా పరిమితి ఉంటుందని అన్నారు. జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హైకమాండ్‌తో తనకు విభేదాలు ఉ న్నాయని వస్తున్న వార్తలను యోగి ఖండించారు. పార్టీ ఇచ్చిన అవకాశం వల్లే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నానని, పార్టీ పెద్దలతో విభేదాలు ఉంటే ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగేవాడిని కాదని అన్నారు. ఎవరో ఒకరు తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉంటారని, వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. ముస్లింలు హిందూయిజం నుంచి ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా క్రమశిక్షణను అలవరచుకోవాలని సూచించారు. దేశ రాజకీయ నాయకత్వంలో ఆరెస్సెస్ మార్పు కోరుకుంటోందని, మోడీ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని శివసేన (యూబీటీ ) నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కొట్టివేయగా, ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ మాటలు ప్రాధాన్యంసంతరించుకున్నాయి.

## అందరి చూపూ ట్రంప్ వైపే



వాషింగ్టన్ : తమ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న దేశాల పైన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం కీలక దశకు చేరుకుంది. ఇప్పుడు అందరి దృష్టి ఆయన పైనే నిలిచి ఉంది. ఎందుకంటే ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల విధింపు నేటి నుండే అమలులోకి రాబోతోంది. దీనిని ఆయన విమోచన దినోత్సవంగా అభివర్ణించారు. అమెరికా ఉత్పత్తులపై విదేశీ వాణిజ్య భాగస్వాములు ఎంత మేర సుంకాలు విధిస్తారో తాము కూడా వారి ఉ త్పత్తులపై ఆ స్థాయిలోనే దిగుమతి సుంకాలు విధిస్తామని, కాబట్టి ఇక తాము విదేశీ వస్తువులపై ఎంతమాత్రం ఆధారపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అయితే ఏయే దేశాలపై ఏ మేరకు సుంకాలు విధిస్తారో ఇంకా తెలియడం లేదు.

సుంకాల విధింపునకు గడువు సమీపిస్తున్న తరుణంలో అమెరికా వాణిజ్య ప్రతినిధులు, వాణిజ్య శాఖ, ట్రెజరీ శాఖ నుండి కీలకమైన మూడు నివేదికలు అందాయి. అమెరికాకు 20 దేశాలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయి. ప్రారంభంలో ఈ దేశాలే లక్ష్యంగా సుంకాల దాడి జరగవచ్చునని చెబుతున్నారు. వాస్తవానికి అమెరికాకు 200 వాణిజ్య భాగస్వామ్య దేశాలు, సుమారు 12,500 సుంకాల కేటగిరీలు ఉన్నాయి. కాబట్టి కొన్ని లక్షల టారిఫ్‌లు విధించాల్సి వస్తుంది. అయితే అమెరికా అధికారులకు అదంత సులభమైన పనేమీ కాదు. ఒకేసారి అన్ని ఉత్పత్తులు, అన్ని దేశాలపై సుంకాలు విధించడం సమస్యాత్మకం అవుతుంది. అధ్యక్షుడు తన అత్యవసర అధికారాలను ప్రయోగించి సుంకాలను పెంచుతారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. బుధవారమే సుంకాల విధింపును పూర్తి చేస్తారా అన్న ప్రశ్నకు 'ప్రతీకార సుంకాల విధింపు ప్రకటన అనేది తదుపరి చర్చలకు అవకాశం కల్పిస్తుంది. సంప్రదింపులు ఫలిస్తే వాటిని తొలగించవచ్చు లేదా తగ్గించవచ్చు' అని విశ్లేషకులు బదులిచ్చారు.



## ఆస్పత్రిలో చేరిన పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ

పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ (69) ఆరోగ్యం క్షీణించడంతో కరాచీలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరినట్లు బుధవారం స్థానిక మీడియా పేర్కొంది. జ్వరం, ఇన్ఫెక్షన్‌తో కరాచీకి 300 కి.మీ దూరంలో ఉన్న నవాబ్‌షా నుండి జర్దారీని ఆస్పత్రికి తీసుకువచ్చినట్లు తెలిపింది. ఆయనకు వైద్యులు చికిత్సనందిస్తున్నారని వెల్లడించింది. ఆయన సోమవారం (రంజాన్ సందర్భంగా) ఈద్ ప్రార్థనల కోసం నవాబ్‌షాకు వెళ్లారని తెలిపింది. అంతకుముందు ఆదివారం తన పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారని మీడియా నివేదికలు తెలిపాయి. అధ్యక్షుడు జర్దారీ ఆరోగ్యం గురించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంగళవారం టెలిఫోన్‌లో విచారించారని ఆ నివేదికలు పేర్కొన్నాయి. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్లు తెలిపింది.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి బిజెపి కొత్త జాతీయ అధ్యక్షుడు

ఏప్రిల్ నెలాఖరు లోగానే భారతీయజనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకొనే అవకాశం ఉంది. 13 రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు పూర్తయిన తర్వాత 13 రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల పేర్లను పార్టీ ప్రకటిస్తుందని బీజేపీ వర్గాలవారు తెలిపారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు ఈ నెల 4వ తేదీతో ముగుసిన వెంటనే అధికార బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పటికే రాష్ట్రాలలో బీజేపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం మొదలైంది. మార్చి 15 నాటికే ఈ ఎన్నికల ప్రక్రియపూర్తవుతుందని భావించినా, పార్లమెంటు సమావేశాల కారణంగా మరి కాస్త ఆలస్యం అయింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక దాదాపు పది నెలలుగా పెండింగ్ లో ఉన్న విషయం తెలిసిందే. 13 రాష్ట్రాలలో బిజేపీ సంస్థాగత ఎన్నికలు పూర్తయిన వెంటనే కొత్త అధ్యక్షులను ప్రకటిస్తారు. వచ్చే వారం లోనే ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల బిజేపీ అధ్యక్షుల పేర్లు ప్రకటిస్తారు. మొత్తం 19 రాష్ట్రాల పార్టీ అధ్యక్షుల పేర్లు ప్రకటించిన తర్వాత జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మొదలవుతుంది. 2019నుంచి బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జేపి నడ్డా ఉన్నారు. 2020 జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా నడ్డా ఏకగ్రీవంగా ఎన్నికై, అమిత్ షా నుంచి బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకూ పొడిగించారు. నడ్డా కొత్త ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టిన తర్వాత , కొత్త అధ్యక్షుడి ఎన్నిక అనివార్యం అయింది. కొత్త అధ్యక్ష అభ్యర్థి కి ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు తప్పని సరిగా ఉండాల్సి ఉంటుంది.



## జనాభా లెక్కలు, కుల గణనను వెంటనే ప్రారంభించాలి

జనాభా లెక్కలు, కుల గణనను వెంటనే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. మంగళవారం రాజ్యసభలో జనాభా లెక్కల నిర్వహణలో జాప్యంపై ఖర్గే ప్రశ్నించారు. జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం మౌనం వహిస్తోందని, ఈ జాప్యం కారణంగా అనేకమంది సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారని విమర్శించారు. 1881 నుండి దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా గణనను నిర్వహించారని, యుద్ధాలు, అత్యవసర పరిస్థితులు, ఇతర సంక్షోభాల సమయంలో కూడా ఇది జరిగిందని గుర్తు చేశారు. 1931లో సాధారణ జనాభా లెక్కలతో పాటు కుల గణన కూడా నిర్వహించారని చెప్పారు. 1931 జనాభా లెక్కలకు ముందు మహాత్మా గాంధీ మన ఆరోగ్య పరిస్థితులను అంచనా వేయడానికి మనకు కాలానుగుణంగా వైద్య పరీక్షలు అవసరం అని చెప్పారని గుర్తు చేశారు. కోవిడ్ ఉన్నప్పటికీ ప్రపంచంలోని 81 శాతం దేశాలు జనాభా గణనలను విజయవంతంగా పూర్తి చేశాయని అన్నారు. వినియోగదారుల సర్వే, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే, కార్మిక సర్వే, జాతీయ ఆహార భద్రతా చట్టం, జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం వంటి అనేక కీలకమైన సర్వేలు, సంక్షేమ కార్యక్రమాలు జనాభా లెక్కల డేటాపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు.

## హిమాలయాలతో భారత్ అందం అద్భుతం

న్యూయార్క్ : రోదసీ నుండి భారత్ అద్భుతంగా కనిపిస్తుందని నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ వ్యాఖ్యానించారు. తన తండ్రి మాతృ దేశమైన భారత్‌కు తప్పక వస్తానని ఆమె తెలిపారు. అక్కడి ప్రజలతో, తన బంధువులతో రోదసీ అన్వేషణలో తన అనుభవాలను పంచుకుంటానన్నారు. అంతరిక్షం నుండి వచ్చిన తర్వాత సునీతా విలియమ్స్‌తో పాటూ మిగిలిన ఇద్దరు వ్యోమగాములు తొలిసారిగా పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా సునీత పై వ్యాఖ్యలు చేశారు. "భారత్ చాలా అద్భుతంగా కనిపిస్తుంది. హిమాలయాలపై నుండి వెళ్ళిన ప్రతీసారీ బుచ్ విల్మోర్ వాటిని ఫోటోలు తీసేవారు. తూర్పు వైపు నుండి అంటే గుజరాత్, ముంబయిల మీదుగా వస్తున్నపుడు తీర ప్రాంతంలో వుండే చేపల బోట్లు చూడగానే ఒక సిగల్‌లా అనిపించి, భారతదేశం మీదుగా పయనిస్తున్నామని అర్థమయ్యేది. పెద్ద పెద్ద నగరాల నుండి చిన్న నగరాలకు వరకు సాగుతుంటే



లైట్ల నెట్‌వర్క్ అందంగా అనిపించేది నిశీధి వేళలోనే కాదు, పగటి పూట కూడా మంచు పర్వతాల అందం అద్భుతం, అనిర్వచనీయం%%హిమాలయాలతో భారత్ అందం ఇనుమడిస్తోందని సునీతా వ్యాఖ్యానించారు.

## పాకిస్తాన్‌లో భూకంపం

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.3గా నమోదైంది. ఈరోజు తెల్లవారుజామున 2.58 గంటల ప్రాంతంలో ఈ భూకంపం సంభవించింది.

దేశంలోని అనేక ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా నష్టం సంభవించలేదని సమాచారం. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్జీఎస్) భూకంప కేంద్రం బలూచిస్తాన్‌లోని ఉతల్ నగరానికి తూర్పు-ఆగ్నేయంగా 65 కి.మీ దూరంలో 10 కి.మీ లోతులో ఉందని నివేదించింది. కానీ పాకిస్తాన్ వాతావరణ శాఖ (పిఎండి) కరాచీకి ఉత్తరాన 75 కి.మీ దూరంలో 19 కి.మీ లోతులో ఉందని చెప్పిందని జియో టీవీ నివేదించింది.

## భారత్-చైనా సంబంధాలకు 75 ఏళ్లు:

భారత్ చైనా మధ్య దౌత్యపరమైన సంబంధాలు మొదలై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇరు దేశాల అధ్యక్షులు మంగళవారం పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మాట్లాడారు. అదే విధంగా చైనా ప్రధాని లి కియాంగ్ , భారత ప్రధాని మోడీ అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఏనుగుడ్రాగన్‌లా అభివృద్ధి చెందాలన్నారు.

కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా



పెంచుకునేందుకు , సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ప్రాచీన నాగరికతా సంస్కృతి కలిగిన రెండు దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలు ఆధునికీకరణలో కీలకమైన దశలో ఉన్నాయని చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువో జియాకున్ పేర్కొన్నారు.

## రిలయన్స్‌జియో పట్ల బిఎస్ఎన్ఎల్ ఉదారత..



న్యూఢిల్లీ : రిలయన్స్ జియో పట్ల ప్రభుత్వ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ ఉదారత చూపడంతో కేంద్రానికి రూ.1,757 కోట్ల నష్టం వాటిల్లింది.

మౌలిక సదుపాయాల భాగస్వామ్యంపై ఒప్పందం ప్రకారం ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ రిలయన్స్ జియోకు బిల్లులు ఇవ్వడంలో విఫలమవడంతో ఈ నష్టం వాటిల్లినట్లు కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ) మంగళవారం ప్రకటించింది. 2014 నుండి 10 ఏళ్లపాటు బిల్లులు విధించలేదని దీంతో ప్రభుత్వం రూ.1,757 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు తెలిపింది. టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు (టిఐపి)లు చెల్లించిన ఆదాయ వాటా నుండి లైసెన్స్ ఫీజు వాటాను తగ్గిచడంలో బిఎస్ఎన్ఎల్ విఫలమైనందున రూ.38.36 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ మరో ప్రకటనలో తెలిపింది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ (ఆర్‌జెఐఎల్) మాస్టర్ సర్వీస్ అగ్రిమెంట్ (ఎంఎస్ఎ)ను అమలు చేయడంలో బిఎస్ఎన్ఎల్ విఫలమైందని,

బిఎస్ఎన్ఎల్ షేర్డ్ పాస్‌వర్డ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో ఉపయోగించిన అదనపు టెక్నాలజీకి బిల్లు వేయలేదని, ఫలితంగా 2014 మే నుండి 2024 మార్చి వరకు ప్రభుత్వ ఖజానాకు రూ.1.756.76 కోట్ల నష్టం, దానిపై జరిమానా వడ్డీ ఏర్పడినట్లు కాగ్ పేర్కొంది. బిఎన్ఎన్ఎల్ మౌలిక సదుపాయాల భాగస్వామ్య ఛార్జీలో తక్కువ బిల్లింగ్ ఉన్నట్లు కూడా కాగ్ గుర్తించింది. ఆర్‌జెఐఎల్‌తో ఎంఎస్ఎలో బిఎస్ఎన్ఎల్ నిర్దేశించిన నిబంధనలు మరియు షరతులను పాటించకపోవడం, క్రమంగా పెంచాలన్న నిబంధనను వర్తింపచేయకపోవడంతో మౌలికసదుపాయాల భాగస్వామ్య ఛార్జీల నుండి రూ. 29 కోట్ల (జిఎస్‌టితో సహా) ఆదాయం కోల్పోయిందని ఆప్రకటనలో పేర్కొంది.



## జంతర్‌మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా

న్యూఢిల్లీ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా బుధవారం కొనసాగుతోంది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను బీసీ సంఘాలు ధర్నాకు ఆహ్వానించాయి. ఈ నిరసనలో తెలంగాణ మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, నటుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, ఎంపీలు కనిమొళి, సుప్రియా సూలే తదితరులు ఈ ధర్నాకుకు హాజరై సంఘీభావం తెలిపారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును.. పార్లమెంట్‌లోనూ ఆమోదించి అమలు చేయాలని, దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలని నేతలు డిమాండ్ చేశారు.

## మయన్మార్ భూకంపంలో మృతులు 2,719 మంది

ఒక పక్క అంతర్యుద్ధం, మరో పక్క భారీ భూకంపంతో కుదేలవుతున్న మయన్మార్ లో పరిస్థితి దారుణంగా ఉంది. దేశం అతి పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. భూకంపం కారణంగా 2,719 మందికి పైగా చనిపోయారు. 4,521 మందికి పైగా గాయపడ్డారు. మరో 441 మంది జాడ తెలియడం లేదు.మయన్మార్ వ్యాప్తంగా దాదాపు 10 వేల భవనాలు నేలమట్టం అయ్యాయని చెబుతున్నారు. శిథిలాలకింద ఇంకా ఎంతమంది మరణించారో అనిభయపడుతున్నారు.మృత్యుంజయులు.. భూకంపం కారణంగా కుప్పకూలిన భవనాల శిథిలాలనుంచి రిస్క్యూ బృందాలు పలువురిని రక్షిస్తున్నారు. మయన్మార్ రాజధానిలో శిథిలాల కింద నుంచి 63 ఏళ్ల మహిళను రక్షించారు. భారీ భూకంపం దేశాన్ని కుదిపేసిన 91 గంటలతర్వాత ఆ మహిళ సురక్షితంగాబయటపడింది. భూకంపం కారణంగా కూలిపోయిన అతి పెద్ద అపార్ట్ మెంట్ కాంప్లెక్స్ స్కై విల్లా శిథిలాల నుంచి చైనా రిస్క్యూ బృందం నలుగురిని రక్షించిందని మయన్మార్ సైనిక అధికార గ్లోబల్ న్యూ లైట్ ఆఫ్ మయన్మార్ వెల్లడించింది. వారిలో ఐదేళ్ల చిన్నారి,ఓ గర్భిణీ స్త్రీ కుడా ఉ న్నారట. 60 గంటల పాటు శిథిలాలకింద ఉన్న వారిని రక్షించారు. ఇలాగే పలువురు మృత్యుంజయుల కోసం కూడా గాలిస్తున్నారు. ఇద్దరు టీనేజర్లు, ఒక భవనం శిథిలాలనుంచి బయటపడి, రిస్క్యూ టీమ్ కు ఓ భవనం కింద తమ అమ్మమ్మ, తోబుట్టువులను గుర్తించినట్లు తెలుపడంతో వారినీ రిస్క్యూ టీమ్ రక్షించింది. మాండలేలో 403 మందిని రిస్క్యూ టీమ్ లురక్షించాయి. 259 మృతదేహాలను వెలికి తీసినట్లు ఆగ్నిమాపక శాఖ తెలిపింది. ఒక బౌద్ధ మఠం కూలిపోవడంతో అక్కడ మతపరమైన పరీక్షలు రాస్తున్న 50 మందికి పైగా బౌద్ధ సన్యాసులు చనిపోయారు.మరో 150 మంది శిథిలాల కింద సమాధి అయ్యారని భావిస్తున్నారు.భారతదేశం, రష్యా, చైనా, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్, పలు ఆగ్నేయాసియా దేశాల నుంచి అంతర్జాతీయరిస్క్యూ బృందాలు రంగంలో కి దిగాయి. అమెరికా కూడా ఓ బృందాన్ని పంపినట్లు ప్రకటించింది. ఇంకా వారు మయన్మార్ చేరుకోవలసిఉంది.ఇప్పటికే భారతదేశంతో పాటు పలు దేశాలనుంచి ఆహారం, మందులు, ఇతర సహాయక సామగ్రి సాయంగా అందుతున్నాయి. పలు అంతర్జాతీయ దేశాలు మిలియన్ల కొద్దీ సహాయాన్ని అందించేందుకు ముందుకు వస్తున్నాయి.

## పేద ముస్లింలను అభివృద్ధిలోకి తీసుకరావడమే మా లక్ష్యం

న్యూఢిల్లీ : వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకున్నామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బిల్లు గురించి విపక్షాలు వదంతులు ప్రచారం చేశాయని మండిపడ్డారు. లోక్‌సభ ముందుకు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు వచ్చింది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును లోక్ సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని, పలుమార్లు చర్చల తరువాత 1995లో వక్ఫ్ చట్ట సవరణలు జరిగాయని, 1995లోనే ట్రైబ్యునల్ వ్యవస్థ ఏర్పాటైందని, వక్ఫ్ చట్ట సవరణ ప్రస్తావణ 2013లోనే మొదలైందని గుర్తు చేశారు. గతంలో వక్ఫ్ బోర్డులో మహిళలను ఎందుకు చేర్చలేదని కిరణ్ రిజిజు ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు మహిళలకు ప్రాతినిధ్యం ఉండాలని, వక్ఫ్ బోర్డులో మరింత పారదర్శకత తీసుకురావాలనేది తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. యుపిఎ హయాంలో వక్ఫ్ బోర్డును వర్గాలుగా



ఎందుకు విభజించారని నిలదీశారు. గతంలో వక్ఫ్‌బోర్డుకు ఆదాయం చాలా తక్కువగా ఉండేదని, పేద ముస్లింలను అభివృద్ధిలోకి తీసుకరావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీ వక్ఫ్‌బోర్డు ఆస్తులకు సంబంధించి ఏళ్ల తరబడి కోర్టులో కేసు నడిచిందని, 123 ఆస్తులను వక్ఫ్ బోర్డుకు యుపిఎ సర్కారు డీనోటిఫై చేసిందని, వక్ఫ్ బిల్లుపై విపక్షాల సలహాలను పరిగణనలోకి తీసుకుంటామని కిరణ్ రిజిజు వివరించారు.

## కునాల్ కమ్రాకు మరో నోటీసు

ముంబయి : స్టాండ్‌అప్ కమెడియన్ కునాల్ కమ్రాకు ముంబయి పోలీసులు మరో నోటీసు జారీ చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై చేసిన వ్యాఖ్యలపై ఏప్రిల్ 5న ఆయన తన వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు పోలీసుల ఎదుట హాజరుకావాలని మూడవసారి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు బుధవారం తెలిపారు. గతంలో రెండు నోటీసులిచ్చినా కునాల్ కమ్రా హాజరుకాలేదని అన్నారు. షిండే కన్నా ముందు కమ్రా పలువురు ప్రముఖ వ్యక్తులపై వ్యంగ్య వ్యాఖ్యలు చేశారని ముంబయి పోలీసులు ఆరోపిస్తున్నారు. కమ్రా గతంలో ఎవరైనా రాజకీయ నేత, నటుడు లేదా క్రీడాకారులను వ్యంగ్యంగా విమర్శించినట్లు దర్యాప్తులో వెల్లడైతే ఆయనపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కమ్రా న్యాయవాది తమను సంప్రదించారని అధికారులు స్పష్టం చేశారు. డిప్యూటీ సిఎం షిండేపై చేసిన వ్యాఖ్యలపై ప్రస్తుతం ఖార్ పోలీస్‌స్టేషన్‌లో కమ్రాపై మూడు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. ఒక ఫిర్యాదును జల్గావ్ నగర మేయర్ దాఖలు చేయగా, మిగిలిన రెండు ఫిర్యాదులు నాసిక్‌కు చెందిన ఒక హెూటల్ యజమాని, వ్యాపారవేత్త దాఖలు చేసినట్లు ముంబయి పోలీసులు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం



## ఆరోగ్యానికి, అందానికి గాడిద పాలు!

పూర్వం మన పెద్దలు గాడిద పాలు ఆరోగ్యానికి మేలని చెప్పినా అందరం తేలికగా తీసుకున్నాం. కానీ ఇప్పుడు ఆరోగ్యం అందంపై అవగాహన పెరిగాక గాడిద పాలకు భారీ డిమాండ్ పెరుగుతోంది. కేవలం ఆరోగ్య ప్రయోజనాల కోసమే కాకుండా గాడిద పాలు చర్మ సంరక్షణలో కూడా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇప్పుడు వీటి గిరాకీ పెరుగుతోంది. ఆవు, గేదె పాలతో పోలిస్తే గాడిద పాలు చాలా ఖరీదైనవని తెలుసా..? లీటరు గాడిద పాలు దాదాపు రూ. 6,000 పలుకుతున్నాయి. దీని వెనుక ముఖ్య కారణం ఇందులో ఉన్న అధిక పోషక విలువలే. గాడిద పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్–డి వంటి పోషకాలు అధికంగా ఉండటంతో ఆరోగ్యంగా ఉండాలనుకునే వారికి, చర్మం పట్ల శ్రద్ధ వహించే వారికి ఇది గొప్ప ఎంపికగా మారింది. గాడిద పాలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మార్చే గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా వివిధ బ్యూటీ ప్రొడక్ట్స్ తయారీలో గాడిద పాలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. గాడిద పాలను చర్మానికి అప్లై చేయడం వల్ల చర్మంపై నలుపు తగ్గి, సాఫ్ట్‌గా మారుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అదనంగా ఆవు లేదా గేదె పాలకు అలర్జీ ఉన్నవారు గాడిద పాలను సురక్షితంగా తీసుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రపంచ అందగత్తెల్లో ఒకరిగా పేరు పొందిన ఈజిప్ట్ మహారాణి క్లియోపాత్రా, తన చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడానికి గాడిద పాలతోనే స్నానం చేసేదని చరిత్ర చెబుతోంది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు వస్తోంది. గాడిద పాలలో ఉన్న సహజ గుణాలు చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతాయి కాబట్టి ఇప్పుడు చాలా మంది ఈ ప్రయోజనాలను అంగీకరిస్తున్నారు. గాడిద పాలు తాగడమే కాదు, వాటిని పనీర్, చీజ్ తయారీకి కూడా ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ఫ్యూల్ చీజ్ తయారీలో గాడిద పాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో గాడిద పాల వ్యాపారం వేగంగా విస్తరిస్తోంది. ఇక త్వరలోనే దేశవ్యాప్తంగా దీని మార్కెట్ మరింత పెరిగే అవకాశం ఉంది.



## ఒక గ్లాసు చెరకు రసం తాగితే..

వ్యాయామం తర్వాత అలసట నుండి ఉపశమనం పొందడానికి చెరకు పాలు తాగవచ్చు. దీనివల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అదనంగా, కండరాలలో బలం పునరుద్ధరించబడుతుంది. చెరకు రసం అనేది ప్రాసెస్ చేయని రసం. ఇందులో ఫినాలిక్, ఫ్లేవనాయిడ్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. దీన్ని తాగడం వల్ల క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. చెరకు రసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. శరీరానికి చల్లదనాన్ని అందించే చెరుకు రసం తాగడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అలసట, మానసిక స్థితిని మెరుగుపరచడానికి వారానికి ఒక గ్లాసు చెరకు రసం తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్‌లో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇన్ఫెక్షన్లను నివారించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఇతర ఎలక్ట్రోలైట్‌లలో సమృద్ధిగా ఉంటాయి. దీనిలో ఫైబర్ మొత్తం దాదాపు 13 గ్రాములు. ఇందులో 183 కేలరీలు, 50 గ్రాముల చక్కెర ఉంటుంది. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చెరకు రసం బెస్ట్ అంటున్నారు. చెరకు రసంలో ఎలక్ట్రోలైట్ పొటాషియం ఉంటుంది. దీనిని తాగడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. వ్యాయామం తర్వాత అలసట నుండి ఉపశమనం పొందడానికి చెరకు పాలు తాగవచ్చు. దీనివల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అదనంగా, కండరాలలో బలం పునరుద్ధరించబడుతుంది. చెరకు రసం అనేది ప్రాసెస్ చేయని రసం. ఇందులో ఫినాలిక్, ఫ్లేవనాయిడ్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. దీన్ని తాగడం వల్ల క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. చెరకు రసంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్లను నిర్వహిస్తుంది. కాలేయం సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. చెరకు రసంలో తక్కువ మొత్తంలో ఫైబర్ ఉంటుంది.

## గుండెపోటు, స్ట్రోక్‌కు వ్యాక్సిన్!

ప్రస్తుత కాలంలో గుండెపోటు, స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలా మంది మరణిస్తున్నారు.. ఈ తరుణంలో చైనా గుడ్ న్యూస్ చెప్పింది.. రక్తం గడ్డకట్టడం, స్ట్రోక్, గుండెపోటులకు కారణమయ్యే ధమనులలో ఫలకం ఏర్పడకుండా నిరోధించడానికి చైనాలోని శాస్త్రవేత్తలు సంభావ్య వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుత కాలంలో గుండెపోటు, స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలా మంది మరణిస్తున్నారు.. ఈ తరుణంలో చైనా గుడ్ న్యూస్ చెప్పింది.. రక్తం గడ్డకట్టడం, స్ట్రోక్, గుండెపోటులకు కారణమయ్యే ధమనులలో ఫలకం ఏర్పడకుండా నిరోధించడానికి చైనాలోని శాస్త్రవేత్తలు సంభావ్య వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు.. దీనిని అథెరోస్క్లెరోసిస్ లేదా ధమనులలో కొవ్వు ఫలకం పేరుకుపోవడం అని కూడా అంటారు. వాపు వల్ల ధమనులు గట్టిపడటం రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది.. స్ట్రోక్, అనూరిజం లేదా గుండెపోటుకు దారితీస్తుంది. అథెరోస్క్లెరోసిస్ – ఒక శోథ వ్యాధి – సహజ అడ్డంకులు, ఎంజైమ్‌లతో కూడిన శరీరం.. సహజ రోగనిరోధక శక్తి, అలాగే యాంటీబాడీలతో కూడిన దాని అనుకూల వ్యవస్థల ద్వారా అనుసంధానం చెందుతుందని వైద్యులు అంటున్నారు. ఈ రకమైన ధమనుల అడ్డంకులను గతంలో స్కాన్‌ల ద్వారా నిర్ధారించారు.. కానీ ఇప్పుడు యాంజియోప్లాస్టీ వంటి శస్త్రచికిత్సా



విధానాలతో చికిత్స చేస్తున్నారు.. ఇది రక్త నాళాలు మూసుకుపోకుండా నిరోధించడానికి స్టెంట్లను ఉపయోగిస్తుంది. వైద్యుల ప్రకారం.. అథెరోస్క్లెరోసిస్ అనేది పెద్ద– మధ్యస్థ– పరిమాణ ధమనుల దీర్ఘకాలిక శోథ వ్యాధి.. ఇది ఇస్కీమిక్ గుండె జబ్బులు, స్ట్రోకులు, పెరిఫెరల్ వాస్కులర్ వ్యాధికి కారణమవుతుంది.. దీనిని సమిష్టిగా కార్డియోవాస్కులర్ డిసీజ్ అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ప్రాణాలు తీసే ప్రమాద వ్యాధులలో గుండె జబ్బులు ఒకటి.. ప్రతి నిమిషం లక్షలాది మంది హృదయ సంబంధ పరిస్థితులతో పోరాడుతున్నారు. ప్రతి 34 సెకన్లకు ఒక వ్యక్తి గుండె జబ్బుతో మరణిస్తున్నట్లు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతోంది. కాబట్టి, గుండెపోటు – స్ట్రోక్‌ను నివారించడానికి వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడం ఒక విప్లవాత్మక దశ కావచ్చు.. ఎందుకంటే ఇది మరణాలను తగ్గించగలదని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చాలా కాలంగా, నిపుణులు ఈ వ్యాధికి చికిత్స చేయడానికి లేదా నివారించడానికి టీకాను ఉపయోగించవచ్చని పలు పరిశోధనలలో తెలిపారు.. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక కొత్త అధ్యయనం ఎలుకలలో అథెరోస్క్లెరోసిస్ అభివృద్ధిని తగ్గించగల వ్యాక్సిన్‌ను వివరించింది. "మా నానో వ్యాక్సిన్ డిజైన్, ప్రీక్లినికల్ డేటా అథెరోస్క్లెరోసిస్‌కు రోగనిరోధక చికిత్సకు సంభావ్య సూచనను అందిస్తున్నాయి" అని చైనాలోని నాన్జింగ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు రాశారు. మునుపటి అధ్యయనాలలో కూడా, వివిధ రకాల ప్రోటీన్ల డిజిటల్ లైబ్రరీ సృష్టించారు.. ఇది వాపు నుంచి రక్షిస్తుంది.. అథెరోస్క్లెరోసిస్‌కు శరీరం రోగనిరోధక ప్రతిస్పందనను పెంచుతుంది. ప్రోటీన్లలో p 210 ఉంది, ఇది అథెరోస్క్లెరోసిస్ పురోగతికి వ్యతిరేకంగా రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది .. కొత్త వ్యాక్సిన్ మానవులలో ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీకా p210 యాంటిజెన్‌ను చిన్న ఐరన్ ఆక్సైడ్ నానోపార్టికల్స్‌పై బంధిస్తుంది.. సహాయక పదార్థాన్ని %–% టీకా రోగనిరోధక ప్రతిస్పందనను మెరుగుపరచడానికి ఉపయోగించే పదార్థాన్ని – వేరే నానోపార్టికల్స్‌కు జత చేస్తుంది. టీకా డిజైన్ల మిశ్రమం అధిక–కొలెస్ట్రాల్ ఆహారంలో ఉంచబడిన ఎలుకలలో ఫలకం పురోగతి – అథెరోస్క్లెరోసిస్ అభివృద్ధిని తగ్గిస్తుందని కూడా అధ్యయనం నివేదించింది. శరీరం యాంటిజెన్, సహాయక పదార్థాలను తీసుకోవడానికి సహాయపడటం ద్వారా ఇది పనిచేసింది.. ఇది రోగనిరోధక వ్యవస్థ నక్షత్ర ఆకారపు డెన్డ్రిటిక్ కణాలను సక్రియం చేసింది. టీకా వల్ల కలిగే మార్పుల క్యాస్కేడ్ చివరికి 210 కి వ్యతిరేకంగా ప్రతిరోధకాల ఉత్పత్తిని ప్రేరేపించింది. "రెండు–వైపుల నానో వ్యాక్సిన్ డెలివరీ వ్యూహం అథెరోస్క్లెరోసిస్‌కు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉంటుందని మా పరిశోధనలు చూపిస్తున్నాయి" అని పరిశోధకులు రాశారు. నానో వ్యాక్సిన్ ఎలుకలను అథెరోస్క్లెరోసిస్ నుంచి ఎంతకాలం రక్షిస్తుందో అర్థం చేసుకోవడానికి మరిన్ని అధ్యయనాలు నిర్వహించాలని.. దీనికోసం ఇప్పుడు ప్రణాళికలు రచిస్తున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, విస్తృతమైన పరీక్షలు చేయాల్సిన అవసరం ఉన్నందున టీకా ఇప్పుడే అందుబాటులోకి రాదని వివరించారు.

## కొత్తిమీర జ్యూస్ లాభాలు..

డయాబెటిస్ ఉన్న వాళ్లు రోజూ తీసుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. కొత్తిమీరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. కొత్తిమీర ఆకులతో చేసిన నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కొత్తిమీర రసం తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. కొత్తిమీర.. పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్న ఒక ఆకుకూర.. కొత్తిమీర ఆకులు, కాండం, వేర్లు అన్నీ ఔషధ గుణాలతో సమృద్ధిగా ఉంటాయి. కొత్తిమీర జ్యూస్‌తో 30,40 రోగాలను నయం చేసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పడగడుపున కొత్తిమీర రసం తాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒంట్లో పేరుకుపోయిన సీసం, అల్యూమినియం, కాడ్మియం, పాదరసం లాంటి ఖనిజాలను కొత్తిమీర రసం తొలగించవచ్చు. కొత్తిమీర జ్యూస్ తీసుకోవటం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మన శరీరంలో ఉన్న ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో కూడా చాలా ఉపయోగపడుతుంది కొత్తిమీర జ్యూస్. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీంతో గ్యాస్, గుండెల్లో మంట, అజీర్తి వంటి సమస్యలు దూరమవుతాయి. డయాబెటిస్ ఉన్న వాళ్లు రోజూ తీసుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. కొత్తిమీరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. కొత్తిమీర ఆకులతో చేసిన నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కొత్తిమీర రసం తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. కొత్తిమీర ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శోథ నిరోధక లక్షణాలు అధికంగా ఉ



ండే కొత్తిమీర నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కీళ్ల వాపు మరియు నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల మూత్రపిండాల సమస్యలతో సహా అన్ని రకాల ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

## ఆకలి వేయడం లేదా..



ప్రేగులు, జీర్ణవ్యవస్థలో భాగంగా ఉంటాయి. ఆహారాన్ని విచ్ఛిన్నం చేసి, పోషకాలను గ్రహించి, వ్యర్థాలను బయటకు తీసుకెళ్లే పని చేస్తాయి. మన మొత్తం ఆరోగ్యానికి ప్రేగుల ఆరోగ్యం చాలా ముఖ్యం.. అయితే.. ప్రేగులు నేరుగా జీర్ణవ్యవస్థకు అనుసంధానించబడి ఉంటాయి.. అది బలహీనంగా ఉంటే శరీరానికి సరైన పోషకాహారం లభించదు. మీకు మునుపటి కంటే తక్కువ ఆకలిగా అనిపించినా.. లేదా తినాలని అనిపించకపోయినా అది పేగు ఆరోగ్యం సరిగా లేకపోవడానికి సంకేతం కావచ్చు. ప్రేగుల ఆరోగ్యం జీవనశైలి, తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది.. అయితే.. కొన్ని సందర్భాల్లో అంతర్గత వ్యాధుల వల్ల కూడా ప్రభావితం అవుతుంది.. మనం ఆరోగ్యంగా ఉండాలంటే గట్ హెల్త్ (పేగు ఆరోగ్యం) కూడా ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గట్ ఆరోగ్యం అంటే జీర్ణశయాంతర వ్యవస్థ సరైన పనితీరును సూచిస్తుంది. ఇది కడుపు, ప్రేగులు, పెద్దప్రేగులను కలిగి ఉంటుంది. ప్రేగులు, జీర్ణవ్యవస్థలో భాగంగా ఉంటాయి. ఆహారాన్ని విచ్ఛిన్నం చేసి, పోషకాలను గ్రహించి, వ్యర్థాలను బయటకు తీసుకెళ్లే పని చేస్తాయి. మన మొత్తం ఆరోగ్యానికి ప్రేగుల ఆరోగ్యం చాలా ముఖ్యం.. అయితే.. ప్రేగులు నేరుగా జీర్ణవ్యవస్థకు అనుసంధానించబడి ఉంటాయి.. అది బలహీనంగా ఉంటే శరీరానికి సరైన పోషకాహారం లభించదు. దీనివల్ల ఆకలి తగ్గడమే కాకుండా అనేక ఇతర సమస్యలు కూడా వస్తాయి. పేగు ఆరోగ్యం కడుపులో ఉండే మంచి – చెడు బ్యాక్టీరియాతో నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. వాటి సమతుల్యత చెదిరినప్పుడు, జీర్ణ ప్రక్రియ బలహీనపడి ఆకలి తగ్గడం ప్రారంభమవుతుంది. తప్పుడు ఆహారపు అలవాట్లు, శరీరంలో నీరు లేకపోవడం (డీహైడ్రేషన్), ఒత్తిడి, నిద్ర లేకపోవడం కూడా దీనికి కారణం కావచ్చు. కొంతమంది వ్యక్తుల ప్రేగు ఆరోగ్యం కూడా యాంటీబయాటిక్స్ లేదా ఇతర మందుల వినియోగం వల్ల ప్రభావితమవుతుంది. దీని కారణంగా ఆకలి క్రమంగా తగ్గుతుంది. పేగు ఆరోగ్యం సరిగా లేకపోతే కనిపించే లక్షణాలు..

మీ పేగు ఆరోగ్యం సరిగా లేకపోతే, ఆకలి లేకపోవడం మాత్రమే కాదు, ఇతర లక్షణాలు కూడా కనిపించవచ్చు. కడుపు ఉబ్బరం, గ్యాస్ ఏర్పడటం, ఆమ్లత్వం, మలబద్ధకం లేదా తరచుగా కడుపు నొప్పి దాని లక్షణాలు కావచ్చు. దీనితో పాటు, నీరసంగా అనిపించడం, చర్మంపై దద్దుర్లు రావడం, తరచుగా అనారోగ్యానికి గురికావడం కూడా పేగు ఆరోగ్యం సరిగా లేకపోవడానికి సంకేతం కావచ్చు.

## వెల్లుల్లితో అద్భుతమైన ప్రయోజనాలు



వెల్లుల్లి వంటకు రుచి పెంచే సాధారణ మసాలా మాత్రమే కాదు. ఇది భోజనానికి రుచితో పాటు.. మంచి ఆరోగ్యాన్ని పెంచే పవర్‌ఫుల్ పదార్థం. వెల్లుల్లిలోని శక్తివంతమైన పోషకాలు అనేక అనారోగ్య సమస్యలు దరిచేరకుండా నివారిస్తాయి. వెల్లుల్లిని వంటల్లో వాడటం కన్నా పచ్చిగా తింటే రెట్టింపు ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ అనే ఎంజైమ్ ఉంటుది. ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడేటివ్, యాంటీ బాక్టీరియల్, యాంటిక్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటుంది. పచ్చి వెల్లుల్లిని నమలడం వల్ల సల్ఫర్ కలిగిన సమ్మేళనాలను ప్రేరేపితం చేస్తుంది. ఇది అనేక ప్రయోజనాలకు కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తినడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉండడంతో పాటూ, చెడు కొలస్ట్రాల్ దూరమవుతుంది. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. అజీర్ణ సమస్యలను తొలగించడంలో పచ్చి వెల్లుల్లి బాగా పని చేస్తుంది. వెల్లుల్లి మనలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా సాయం చేస్తుంది. వెల్లుల్లిని క్రిమినాశక, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ ఏజెంట్‌గా ఉపయోగిస్తారు. ఇది శరీరం నుండి వైరస్‌లను తొలగించడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి శోథ నిరోధకంగా పనిచేస్తుంది. మీ కీళ్ళు లేదా కండరాలలో నొప్పి, వాపు ఉంటే, ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 2 వెల్లుల్లి రెబ్బలు తినండి. వెల్లుల్లి చాలా శక్తివంతమైనది, ఇది మధుమేహం, నిరాశ, కొన్ని రకాల క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తుంది. వెల్లుల్లి ధమనులు, రక్తపోటుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ ఎర్ర రక్త కణాల ద్వారా హైడ్రోజన్ సల్ఫైడ్ వాయువుగా మారుతుంది. దీనివల్ల మన రక్త నాళాలు వ్యాకోచించి, రక్తపోటును నియంత్రించడం సులభం అవుతుంది. వెల్లుల్లిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, యాంటీఆక్సిడెంట్లు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను చంపడం ద్వారా చర్మాన్ని శుభ్రపరుస్తాయి.



# సినిమా





## వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు: కల్యాణ్ రామ్

“అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సినిమాలోని అమ్మ పాత్రకి విజయశాంతిగారు ఒప్పుకోవడం వల్లే నేను ఈ సినిమా చేశాను. అమ్మలను గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. మా సినిమాని అమ్మలందరికీ అంకితం ఇస్తున్నాం” అని హీరో కల్యాణ్ రామ్ అన్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్, సయీ మంజ్రేకర్ జోడీగా, విజయశాంతి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించిన ఈ సినిమాలోని ‘నాయాల్ది..’ అంటూ సాగే పాట లిరికల్ వీడియోను సోమవారం నరసరావుపేటలో రిలీజ్ చేశారు మేకర్స్. రఘురాం సాహిత్యం అందించిన ఈ పాటని నకాష్ అజీజ్, సోనీ కొమాండూరి పాడారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కల్యాణ్ రామ్ మాట్లాడుతూ%-%“ఈ వేడుక చూస్తుంటే పాట రిలీజ్‌లా లేదు.. ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సక్సెస్‌మీట్‌లా ఉంది” అన్నారు. “పల్నాటి పౌరుషం కల్యాణ్‌రామ్‌గారి క్యారెక్టర్‌లో కనిపిస్తుంది” అన్నారు ప్రదీప్ చిలుకూరి. “ఈ సాంగ్‌ను పల్నాడులో లాంచ్ చేయడం చాలా గర్వంగా ఉంది” అని అశోక్ వర్ధన్ చెప్పారు.

ఎన్టీఆర్.. సీఎం..సీఎం

ఈ పాట ఈవెంట్‌కి కల్యాణ్‌రామ్ వచ్చింది మొదలు ఎన్టీఆర్ సీఎం అంటూ అభిమానులు పెద్దగా నినాదాలు చేశారు. హీరో ఎన్టీఆర్ ఫ్లెక్సీని ప్రద ర్శిస్తూ సీఎం.. సీఎం.. అనే నినాదాలతో హోరెత్తించారు.

## టాలెంట్‌తో పనిలేదు.. అలాంటి వాళ్లకే ఛాన్సులు ఇస్తున్నారు

టాలెంట్ ఎంత ఉన్నా సరే చిత్రపరిశ్రమలో రాణించడం చాలా కష్టమని ఢిల్లీ బ్యూటీ ‘పాయల్ రాజ్‌పుత్’ అన్నారు. దర్శకుడు అజయ్ భూపతి సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన ఈ బ్యూటీ హిట్ కొట్టింది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు వారికి దగ్గరైంది. ఈ మూవీ తర్వాత ఆమె వరుస సినిమాలు చేసినప్పటికీ ఏదీ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే, చాలారోజుల గ్యాప్ తర్వాత వచ్చిన ‘మంగళవారం’ సినిమాలో తన నటనతో విశ్వరూపం చూపింది. ఈ సినిమా భారీ విజయం అందుకోవడమే కాకుండా ఒక నటిగా ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. ‘మంగళవారం’లోని నటనకు గాను జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఉత్తమ నటిగా పాయల్ అవార్డ్ అందుకుంది. అయితే, ఈ సినిమా తర్వాత ఆమెకు భారీ ఛాన్సులు వస్తాయని అందరూ ఆశించారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఈ క్రమంలో తాజాగా ఇండస్ట్రీపై పాయల్ ఒక పోస్ట్ చేసింది. ఒక నటిగా రాణించడం అనేది అన్నింటికంటే చాలా కష్టంతో కూడుకున్న విషయం. ప్రతిరోజు కూడా అనిశ్చిత భారంతోనే మొదలౌతుంది. ఎందుకంటే నేను ప్రతిరోజూ ప్రతిభను కప్పివేసే నెపోటిజం (బంధుప్రీతి ), పక్షపాతంతో నిండి ఉన్న ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాను. నాకొక సందేహం ఉంది. నేను అంకితభావంతో ఎంతో కష్టపడుతున్నప్పటికీ వెలుగులు కనిపించడం లేదు. ఆధిపత్యం చెలాయించే ఈ ప్రపంచంలో నిజంగానే రాణించగలనా అనే సందేహం వస్తుంది. అవకాశాలు వచ్చినట్టే వచ్చే చేయి జారిపోతున్నాయి. కొందరు తమ ఇంటిపేరు ఉపయోగించుకొని ఛాన్సులు తెచ్చుకుంటే మరికొందరు సరైన ఏజెంట్స్ ద్వారా దక్కించుకుంటున్నారు. ఇలాంటివి నేను చాలా గమనించాను. ఇలాంటి ప్రదేశంలో నేను రాణించగలనా అనే సందేహం వస్తుంటుంది.’ అని పాయల్ అన్నారు. మంగళవారం (2023) తర్వాత పాయల్ రాజ్‌పూత్ మరో సినిమా నటించలేదు. అంతటి భారీ విజయాన్ని అందుకున్న ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి అంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో తెలుపుతున్నారు. కాస్త ఓపిక పడితే తప్పకుండా మంచి ఛాన్సులు వస్తాయని సోషల్‌మీడియా ద్వారా ఆమెకు చెబుతున్నారు. పాయల్ ట్వీట్‌ను తమ అభిమాన హీరోలు, దర్శకులకు ట్యాగ్ చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రిక్వెస్ట్ చేయడం విశేషం. అలా పాయల్‌పై తమ అభిమానాన్ని చాటుతున్నారు.





## పా.రంజిత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన అక్కినేని కోడలు!

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం (%ఎవ్‌బఝుఎ%) అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



## ఆ లిప్ లాక్ సీన్ వలన సిమ్రాన్ జీవితంలో బ్రేకప్ స్టోరీనా?

అందాల ముద్దుగుమ్మ సిమ్రాన్ సిమ్రాన్.. ఇప్పటి తరానికి తెలీదు కానీ.. అసలు ఒకప్పుడు సిమ్రాన్ అంటే సంచలనం. 90,2000ల దశకాల్లో సిమ్రాన్ అంటే అభిమానులు పిచ్చెక్కిపోయేవారు. హీరో ఎవరా అని కూడా ఆలోచించకుండా సిమ్రాన్ కోసమే ప్రేక్షకులు థియేటర్స్‌కి వెళ్లేవారు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు వంటి హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది సిమ్రాన్. సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు, కలిసుందాం రా వంటి హిట్ సినిమాలతో తెలుగులో తన స్థాయిని పెంచుకున్న సిమ్రాన్, కోలీవుడ్‌లోను స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. అయితే ఆమెకి సంబంధించి అనేక గాసిప్‌లు నెట్టింట హల్‌చల్ చేశాయి. సిమ్రాన్, ముందుగా విజయ్‌తో ప్రేమలో ఉందని, , ఆ తర్వాత రాజు సుందరం అనే కొరియోగ్రాఫర్‌తో రిలేషన్ పెట్టుకుందని, వారద్దరి మధ్య సీక్రెట్ ఎంగేజ్‌మెంట్ కూడా జరిగిందని, కాకపోతే కొన్ని కారణాల వలన కొన్నాళ్లకే ముగిసిందని టాక్. అయితే సిమ్రాన్ రాజు సుందరంని చాలా గాఢంగా ప్రేమించింది కాని, తమ ప్రేమను పెళ్లిగా మార్చుకోలేపోయిందని అంటారు. అందుకు దీనిని కారణంగా కూడా చూపిస్తున్నారు. సిమ్రాన్ అప్పట్లో కమల్ హాసన్‌తో వరుస సినిమాల్లో నటించింది. బ్రహ్మచారి, పంచతంత్రం, పమ్మల్ కె.సంబంధం వంటి సినిమాల్లో నటించగా, ఆ సమయంలో కమల్ హాసన్‌తో కూడా రిలేషన్ షిప్ మెయింటైన్ చేసిందనే ప్రచారం నడిచింది. అయితే బ్రహ్మచారి అనే సినిమాలో కమల్ హాసన్‌తో లిప్‌లాక్ సీన్ చేయడం రాజు సుందరంతో ఆమె సంబంధాన్ని దెబ్బతీసిందని అప్పట్లో ఎన్నో వార్తలు వచ్చాయి. సిమ్రాన్‌ను కమల్‌కు దూరంగా ఉండాలని రాజ సుందరం ఆదేశించిన ఆమె కమల్‌తో క్లోజ్‌గా మూవ్ కావడంతోనే రాజ సుందరం బ్రేకప్ చెప్పినట్టు అప్పుడు జోరుగా ప్రచారం సాగింది. మరోవైపు కమల్ హాసన్, సారిక నుంచి విడిపోయిన తర్వాత సిమ్రాన్‌తో ప్రేమలో పడ్డారని, అయితే ఇద్దరి మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు రావడం వల్ల.. కమల్ హాసన్ తన ప్రేమను గౌతమీతో కంటిన్యూ చేశారనే ప్రచారం కూడా సాగింది. ఇక రాజ సుందరంతో బ్రేకప్ తర్వాత సిమ్రాన్ దీపక్ బగ్గా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో పలు షోలకు సిమ్రాన్ జడ్జ్‌గా వ్యవహరిస్తున్నారు.

# హ్యాట్రిక్ స్నాఫ్..

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ.. భయాందోళనల ఈ ప్రభుత్వం మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. ప్రజలకు 143 హామీలు ఇచ్చి మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది. నాలుగువేళ్లూ నోట్లోకి పోయే పరిస్థితి ఉండేది. చంద్రబాబు ఇప్పుడు ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. ప్రజల్లోకి టీడీపీ కార్యకర్తలను కూడా పంపే పరిస్థితి ఆయనకు లేదు.

తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. అక్కడ 40వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీసీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కాని అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై ఎంపీటీసీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి కనిపిస్తోంది. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?..



### ఎంపీటీసీ, జడ్పీటీసీలతో వైఎస్ జగన్ భేటీ

.. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో 16కు 16 ఎంపీటీసీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. మరో 9 మంది వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారు. వాళ్లను ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీడీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారు. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటుంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయి. %ూ%-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడు. సమాజంలో ఉన్న 20శాతం పేదవాళ్ల బాగోగులకు 10శాతం మందికి అప్పగిస్తాడంట!. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా?. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48శాతం కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఇన్‌కం ట్యాక్స్ కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా?. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా?. ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు.

చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు, కాని కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎగరగొట్టడానికి అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటారు. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తుంటారు. రాబోయే రోజులు మనవి. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైఎస్సార్‌సీపీ( అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.%ూ% దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను" అని జగన్ అన్నారు.

# గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు గారు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురం ను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడప లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలు కు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లా కు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

2019 నుండి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూసారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేసారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బిసి, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేసారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేసా మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని ఇప్పటి వరకూ ఆ సైడ్ నుండి సౌండ్ లేదు. దేశం లో ఏ పార్టీ చేయని సాహసం మేం చేసాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టిడిపి. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే .. నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సిబిఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వా న్ని ఏర్పాటుచేసుకున్నారు.




రిలయన్స్ ఫౌండర్ ఛైర్మెన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జాం నగర్లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు గారు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీ గారితో చెప్పారు. చంద్రబాబు పై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ గారు టెలికాం రంగంలో పెట్టుబడు లు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మెన్ ముకేష్ అంబానీ గారితో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేష్ అంబానీ గారిని, అనంత్ అంబానీ గారిని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ గారిని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తా నని హామీ ఇచ్చాను, కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేష్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

### కనిగిరి ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది, నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం, ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం, తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు, రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైకాపా నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది, వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బిసి గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బిసి సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బిసి నేతలపై దొంగ కేసులు పెట్టారు, నాపై కూడా 23కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు, మీకు అండగా నిలుస్తాం. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండ పాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు: భూమన

**తిరుపతి:** తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయన్నారు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి. తిరుమల కొండపై నాలుగు సార్లు ఎర్ర చందనం పట్టుకున్నారు. తిరుమలలో మద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరికాయి. మంత్రి నారా లోకేష్ పీఏ పది నుంచి 12 లెటర్లు పంపిస్తున్నారు అంటే అసలేం జరుగుతోంది?. వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది అని చెప్పుకొచ్చారు. తాజాగా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ పీఏ సాంబశివరావు తిరుమల దర్శనాల సిఫార్సు లేఖలతో దందా చేస్తున్నారు. గతంలో నాలుగు వేల లోపు వీఐపీ దర్శనాలు చేయిస్తే నేడు కూటమి ప్రభుత్వ పాలనలో దాదాపు ఎనిమిది వేలకు పైగా వీఐపీ దర్శనాలు చేయిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు హిందూ వ్యతిరేకంగా లడ్డుపై వాఖ్యలు చేశారు. ఇదేనా ప్రక్షాళన అంటే.. చంద్రబాబు?. ఎలాంటి ప్రక్షాళన ఇప్పటి వరకు చేశారు చెప్పండి చంద్రబాబు



అటవీ శాఖ పరిధిలో పాపవినాశనం చుట్టూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడరు?. టీటీడీ అధికారిగా కాకుండా అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి మీ అనుంగు శిష్యుడిగా వ్యవహరిస్తున్నారు. తిరుమలలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగుతున్నారు. వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది మీ పాలనలోనే. కూటమి పాలన పాపాన్నిపెంచడానికే ఇవన్నీ జరుగుతున్నాయి అని మీరు గుర్తించండి. ధర్మ వ్యతిరేకంగా మీ పాలక మండలి, సభ్యులు వ్యవహరిస్తున్నారు. పీ-4 కార్యక్రమంపై భూమన స్పందిస్తూ.. రెండు లక్షల 80వేల కోట్లు పేదలకు పంచిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కింది. మీరు అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతున్నా 5 శాతం కూడా సంక్షేమ పథకాలు ఇవ్వలేదు. మార్గదర్శి బంగారు కుటుంబం అంటూ నటనలు చేస్తున్నారు, ఆర్థిక ద్రోహమే కానీ, మరొకటి లేదు. ఈ మాయ ధనవంతులు.. పేదలకు సహాయం చేయడం అన్నది సాధ్యం కాని విషయం. పేద వాళ్ళు అందరూ చంద్రబాబు చేస్తున్న మోసాన్ని గమనించాలి. పేదలకు బాసటగా నిలిచిన ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమే. పీ-4 ఫిలాసఫీ మానవాళికి విఘాతమే తప్ప, ఎలాంటి మేలు జరగదు అని తెలిపారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...



ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా..

**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు... సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది.

శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించినట్లు తెలుస్తోంది. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ.

## వైసీపీ అంతా నాశనం చేసింది..

-మొదటిపేజీ తరువాయి

నేను మంత్రిగా ఉన్నా. ఇప్పుడు కూడా అదేశాఖకు మంత్రిగా ఉన్నాను. గతంలో మా శాఖలకు బడ్జెట్ ఉండేది పనులు జరిగేవి. ఇప్పుడు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద బడ్జెట్ పోతుంది' అని తెలిపారు. రోజుకి 135 లీటర్ల నీరు ఇవ్వాలని రూ.5350 కోట్లు తెచ్చేలా 2019 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించకుండా ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135 లీటర్ల నీరు అందేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకొస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కింద యాభై శాతం కేంద్రం, యాభై శాతం రాష్ట్రం భరించాలన్నారు. కేంద్రం రూ.250 కోట్లు ఇస్తే... రాష్ట్రం రూ.150 కోట్లు మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేదని తెలిపారు. ఇలా అనేక పథకాలకు నిధులు రాకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇదే పరిస్థితి అవలంబించారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిన నిధులు తెచ్చుకునేందుకు కష్టాలు పడుతోందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో మున్సిపాలిటీలు ఆదాయం కోల్పోయాయన్నారు. స్థానిక సంస్థలు అంటేనే సొంత నిధులతో స్వపరిపాలన చేయాలన్నారు. కానీ మూడు వేలకోట్లు గత ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. స్థానిక సంస్థల హక్కులను కాలరాసిందని మండిపడ్డారు. నేడు ఏ మున్సిపాలిటీలో అయినా వచ్చిన ఆదాయం వారే ఖర్చు పెట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. డ్రైనేజీ వర్కులు ఆగిపోతే... సీఎం అదేశాలతో మళ్లీ మొదలుపెట్టామన్నారు. ఉగాది రోజు పీ4ను చంద్రబాబు ప్రారంభించారని.. అదే స్ఫూర్తితో సుజనా చౌదరి తన ఫౌండేషన్ ద్వారా చేయడం గొప్ప విషయమని కొనియాడారు. తాను కూడా ఇతర నియోజకవర్గాల్లో ఈ తరహా సేవలు అందించేలా కృషి చేస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో తాను దుర్భర పరిస్థితులను చూసి చాలా ఆవేదన చెందానన్నారు. ఎమ్మెల్యేగా చాలా చేయవచ్చు అనుకున్నానని.. కానీ అన్నీ చేయలేం అని అర్థమైందన్నారు. 'నా దగ్గరకు వచ్చిన పనులు అన్నీ చేస్తున్నా. ప్రజల సహకారం కూడా చాలా అవసరం. సీఎం రిలీఫ్ ఫండ్, పథకాలు ప్రభుత్వంపరంగా ఇప్పించగలను. ప్రతి పనీ సీఎం, ప్రజాప్రతినిధులే చేయాలని భావిస్తున్నారు. గత ఐదేళ్లలో విధ్వంసం పాలనతో ప్రభుత్వాన్ని దివాళా తీశారు. అసలు వ్యవస్థలను గాడిలో పెట్టడానికే కూటమి ప్రభుత్వం చాలా కష్టపడుతోంది' అని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు పీ4 విధానంతో పేదలను అర్థికంగా పైకి తెచ్చే కార్యక్రమం చేపట్టారన్నారు. ఈలోగా తన వంతుగా ప్రజలకు ఏం చేయాలని ఆలోచన చేశానని.. తన నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా ముందుంటానని స్పష్టం చేశారు. తాను ఎక్కడ ఉన్నా... నియోజకవర్గం ప్రజలు, అభివృద్ధి గురించి ఆలోచిస్తానన్నారు. గతం మళ్లీ రాదు కాబట్టి.. భవిష్యత్తులో అందరికీ ఉపయోగపడే పనులు చేస్తామని వెల్లడించారు. మన పదవి ద్వారా ప్రజలకు ఏం చేయాలా అని ప్రజాప్రతినిధులుగా తాము ఆలోచన చేస్తున్నామన్నారు. మేధస్సును దానం చేసేందుకు చాలా మంది నిపుణులు ఉన్నారన్నారు. శ్రమదానం చేసేందుకు చాలా మంది ఉన్నారన్నారు. ధనదానం చేయాలని ఉన్నా అందరూ చేయలేని పరిస్థితి అని చెప్పుకొచ్చారు. ఈ మూడు దానాలను సమన్వయం చేయడమే ఇప్పుడు తమ లక్ష్యమన్నారు. ఓట్ల సమయంలోనే తాము రాజకీయాలు చేస్తామని.. ఇప్పుడు తన, మన అనే బేధం మాకు లేదని... అందరికీ మా సాయం అందిస్తామని చెప్పారు. అసలు ప్రభుత్వాలు ఏ పథకాలు అమలు చేస్తున్నాయో కూడా చాలా మందికి తెలియదన్నారు. వాటిపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని సూచించారు. జీవన ప్రమాణాలు పెంచుకునేలా ముందుకు సాగాలన్నారు. అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే విధానాలను తమ వాళ్లు వివరిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్న సమర్థులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వారి మేధస్సు ను నేటి తరానికి పంచాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు, అసాంఘిక శక్తులు పెరిగాయన్నారు. సీసీ కెమెరాలు పెడదామంటే అప్పు పుట్టకుండా గత ప్రభుత్వం ముందే తీసుకుందన్నారు. సుజనా ఫౌండేషన్‌తో పాటు, మరికొందరు ముందుకు వచ్చారన్నారు. వారి సహకారంతో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలీసులు న్యాయం, ధర్మం చూసి విధులు నిర్వహించాలన్నారు. తప్పు చేసిన వారు అధికార పార్టీ అయినా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు తప్పు చేసినా , అన్యాయం చేసినా తన దృష్ట కి తీసుకురావాలన్నారు. స్థానిక కార్పొరేటర్లు కూడా ముందుకు వచ్చి పని చేయాలని చెప్పామన్నారు. అన్యాయంగా ఉన్న సిఫార్సులను పోలీసులు పట్టించుకోవద్దన్నారు. భవిష్యత్తులో కూడా సుజనా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.